సఖి సేవలు సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-శాయంపేట



సఖి కేంద్రం అందించే సేవలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సఖి టీం లీగల్ కౌన్సిలర్ శ్రీదేవి అన్నారు. మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళాభివృద్ధి శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో సఖి వన్‌స్టాప్ కేంద్రంపై మహిళలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా శ్రీదేవి హాజరై మాట్లాడుతూ చిన్న పిల్లలు లైంగిక వేధింపులకు గురి కావడం జరుగుతుందని, వారికోసం ప్రభుత్వం ప్రత్యేకమైన చట్టం ప్రివెన్షన్స్ ఆఫ్ చిల్డ్రన్ ఫ్రం సెక్సువల్ యాక్ట్ తీసుకురావడం జరిగిందని మహిళల కోసం ఏర్పాటుచేసిన గృహహింస చట్టం గురించి వివరించారు. సహాయం కోసం సఖి కేంద్రం కు వచ్చే మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్, న్యాయ, పోలీస్, వైద్య సహాయాలతో పాటు, వసతి అందిస్తున్నట్లు తెలిపారు. టోల్ ఫ్రీ నెంబర్ 181, ఫోన్ నెంబర్ 0870 - 2452112 కు ఫోన్ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎం శ్రీధర్ రెడ్డి, కేసు వర్కర్ వినీల, మహిళలు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

1

వరంగల్

శనివారం | డిసెంబర్ 09, 2023 | www.navatelangana.com

రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కాజీపేట



ప్రమాదవశాత్తు రైలు నుండి జారిపడి వ్యక్తి మృతి చెందిన సంఘటన కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని హసన్‌పర్తి రైల్వేస్టేషన్ సమీపంలో గురువారం చోటుచేసుకుంది. కాజీపేట జీఆర్పీ పోలీసులు తెలిపిన వివరాల మేరకు గురువారం హసన్పర్తి రైల్వే స్టేషన్ సమీపంలో 29 ఏళ్ల వయసు గల మగ వ్యక్తి గుర్తుతెలియని రైలు నుండి ప్రమాదవశాత్తు జరిపడి మృతి చెందినట్లు తెలిపారు, మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లేవని మతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎంజీఎం మార్చురీకి తరలించి భద్రపరచి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు, మృతుని కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే పూర్తి వివరాల కొరకు కాజీపేట జీఆర్పీ పోలీసులను 9959425483 నెంబర్‌లో సంప్రదించాలన్నారు.

విద్యుత్‌చార్జీల మాఫీతో 36.87 లక్షల మందికి లబ్ధి





నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో పేర్కొన్న హామీల్లో 200యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించుకున్న వినియోగదారులకు విద్యుత్ ఛార్జీలను మాఫీచేయడానికి రంగం సిద్ధం చేస్తున్నట్లు తెలుస్తుంది. ఇందుకు అవసరమైన మార్గదర్శక సూత్రాలను ఉన్నతాధికారులు రూపొందిస్తున్నట్లు సమాచారం. రాష్ట్రంలో సదరన్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌పిడిసిఎల్), నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్)లున్నాయి. రాష్ట్రంలోని అన్ని జిల్లాలు వీటి పరిధిలో వున్నాయి. సీఎం రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన మరుసటిరోజు శుక్రవారం తొలుత విద్యుత్ శాఖ, ఆర్టీసి పైనే సమీక్ష నిర్వహించడం గమనార్హం. దీంతో కాంగ్రెస్‌పార్టీ ఇచ్చిన హామీల్లో భాగంగా 'మహాలక్ష్మీ' ఫ్రీ బస్‌సౌకర్యం పథకం శనివారం సీఎం ప్రారంభించనున్నారు. అనంతరం 200 యూనిట్ల విద్యుత్ వినియోగదారులకు ఛార్జీల మాఫీకి రంగం సిద్ధమవుతుంది.

కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామిలను నెరవేర్చే దిశగా కసరత్తు వేగవంతం చేసింది. సీఎం రేవంత్‌రెడ్డి తొలుత విద్యుత్ శాఖతోపాటు, ఆర్టీసిపై సమీక్షా సమావేశాన్ని నిర్వహిం చారు. సీఎంగా రేవంత్‌రెడ్డి ప్రమాణ స్వీకారం చేయగానే 6 గ్యారెంటీలలో రెండు పథకాలు అమ లుకు సంతకం చేసిన విషయం విధితమే. విద్యుత్ శాఖకు సంబంధించి 200 యూనిట్లలోపు వినియోగించే వినియోగదారుల ఛార్జీలను మాఫీ చేయడానికి అధికారులు రంగం సిద్ధం చేస్తున్నారు.

36.87 లక్షల వినియోగదారులకు లబ్ది

వరంగల్ కేంద్రంగా పనిచేస్తున్న నార్తర్న్ పవర్ డిస్ట్రిబ్యూషన్ కంపెనీ లిమిటెడ్ (ఎన్‌పిడిసిఎల్) పరిధిలో 16 జిల్లాలున్నాయి. ఈ జిల్లాల్లో 200 యూనిట్లలోపు విద్యుత్‌ను వినియోగించే వినియోగదారులు సుమారుగా 36.87 లక్షల మంది వున్నట్లు అధికారులు అంచనా వేశారు.

ఈ కంపెనీ పరిధిలో ఉమ్మడి వరంగల్, ఉమ్మడి కరీంనగర్, ఉమ్మడి నిజామాబాద్, ఉమ్మడి ఆదిలాబాద్, ఉమ్మడి ఖమ్మం జిల్లాలు ఉన్నాయి.

నేటి నుండి 'మహాలక్ష్మి' ఉచిత బస్సు ప్రయాణ పథకం ప్రారంభం..

ఎఐసిసి అధినేత్రి సోనియాగాంధీ జన్మదినం సందర్భంగా శనివారం సీఎం రేవంత్ 'మహాలక్ష్మీ' బస్సు ఉచిత ప్రయాణ పథకాన్ని ప్రారంభించనున్నారు. బాలికలు, మహిళలు, ట్రాన్స్‌జెండర్లు టిఎస్‌ఆర్టీసికి చెందిన 'పల్లె వెలుగు', 'ఎక్స్‌ప్రెస్', సిటీ ఆర్డినరీ, మెట్రో సర్వీసులలో ఉచిత ప్రయాణం చేయడానికి అవకాశం కల్పించారు. మహిళలు విధిగా ఏదేని గుర్తింపు కార్డు ఆధార్ కార్డు, ఓటర్ గుర్తింపు కార్డు, డ్రైవింగ్ లైసెన్స్, గుర్తింపు కార్డులను చూపించాల్సి వుంటుందని స్పష్టం చేశారు.

సమీక్షా సమావేశం అనంతరం ఇప్పటికే ఆర్టీసి ఉన్నతాధికారులు రీజియన్, డిపో అధికారులకు, డ్రైవర్లు, కండక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు.

బంగారు పతకం సాధించిన విద్యార్థినికి సన్మానం



నవతెలంగాణ-మట్టెవాడ

టాటా గ్రూప్ ఆఫ్ కంపెనీ ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో నిర్వహించిన వ్యాసరూప పరీక్షలో ఉత్తమ ప్రతిభ కనపరిచి బంగారు పతకం సాధించిన పేద విద్యార్థిని అలీజా మైరాను వరంగల్ రామన్నపేటలోని డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ భారతి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. మట్టెవాడకు చెందిన టీపాయింట్ అఫ్జల్ పాషా కూతురు అలీజా మైరాకు జిల్లా స్థాయిలో బంగారు పతకం సాధించింది. ఈ సందర్భంగా మేనేజింగ్ ట్రస్టీ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్య, వినయంతో పాటు సంస్కారం, సమాజాభివద్ధి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతుందనీ అన్నారు. విద్యార్థిని సన్మానించడం చాలా సంతోషకరమైన విషయమని ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్న విద్యార్థులను ప్రోత్సహించడం ద్వారా మరికొందరు స్ఫూర్తి పొందుతారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థిని తల్లిదండ్రులు, తాతకు అభినందనలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో తండ్రి అఫ్జల్ పాషా, జన్ను మాణిక్యం, శీను, శబరి,ఖాదర్, రాము, యాకూబ్, శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

పెంబర్తిలో వేలాడుతున్న విద్యుత్ తీగల సవరణ

- 'నవతెలంగాణ'కు కృతజ్ఞతలు తెలిపిన రైతులు

నవతెలంగాణ-హసన్‌పర్తి



'పెంబర్తిలో ప్రమాదకరంగా విద్యుత్ తీగలు.. పట్టించు కోని ఎన్‌పీడీసీఎల్ అధికారు లు... భయాందోళనలో రైతులు' అనే వార్తా కథనంపై 'నవతెలం గాణ' దినపత్రిక లో ఈ నెల 7న ప్రచురితమైన కథనానికి నాగారం సబ్ స్టేషన్ అసిస్టెంట్ ఇంజనీర్ తరుణ్‌కుమార్ స్పందించారు. గత ఐదు రోజులుగా కురుస్తున్న వర్షంతో వేలాడే విద్యుత్ తీగల సవరణ ఇబ్బందికరంగా ఉందని, విద్యుత్ స్తంబాన్ని మార్చి వేయాలంటే వర్షం తగ్గితేనే సాధ్యమవుతుందని తెలిపారు. శుక్రవారం వర్షంతగ్గడంతో ఏఈ తరుణ్‌కుమార్ తన సిబ్బందితో కలిసి పెంబర్తిలోని వ్యవసాయ భూమిలో వేలాడుతున్న విద్యుత్ తీగల సవరణ కోసం తక్షణ చర్యలు తీసుకున్నారు. ఈదురు గాలులతో కూడిన వర్షంతో ఒక పక్కకు వంగిన విద్యుత్ స్తంభాన్ని భూమిలో బలంగా నాటించి, వైర్లను సరి చేయడం జరిగిందని విద్యుత్ ఏఈ తరుణ్ తెలిపారు. రైతు సమస్యల పరిష్కారానికి కృషి చేసిన నవతెలంగాణ దినపత్రికతో పాటు విద్యుత్ అధికారులకు గ్రామస్తులు, రైతులు కృతజ్ఞతలు తెలిపారు.


రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ క్రీడలకు ఎంపిక

నవతెలంగాణ-శాయంపేట

మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన ఉమ్మడి జిల్లా స్థాయి ఫుట్‌బాల్ సెలక్షన్‌లో సాయిశృతి, లహరి, సానియా కౌశ్ర, అర్చిత లు అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి క్రీడలకు ఎంపికైనట్లు పిఈటి కరిత శుక్రవారం తెలిపారు.

పర్యవేక్షకులు, వైద్యాధికారులకు రెండు రోజుల శిక్షణ

నవతెలంగాణ-మట్టెవాడ




గర్భ, ప్రసవ, ప్రసవానంతర మానసిక ఆరోగ్యంపై (పెరినేటల్ మెంటల్ హెల్త్) వైద్యాధికారులకు మహిళా పర్యవేక్ష కులకు రెండురోజుల శిక్షణలో భాగంగా మొదటి రోజు వైద్యాధికారులకు, మహిళ పర్యవేక్షకులకు ఒకరోజు శిక్షణ డీఎంహెచ్ఓ డాక్టర్ సాంబశివరావు అధ్యక్షతన గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు శుక్రవారం నిర్వహించారు. కార్యక్రమానికి డీఎంహెచ్‌వో ముఖ్యఅతిథిగా హాజరై గర్భం ధరించిన మహిళలకు వచ్చే మానసిక సమస్యలపై శ్రద్ధ వహించి ఆరోగ్య సూచనలు, అవసరమైన చికిత్సలు, ఆరోగ్య సంరక్షణ చేయాలని సూచించారు. డాక్టర్ నితిన్ మానసిక వైద్య నిపుణులు హైదరాబాద్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా యాంగ్జైటీ, డిప్రెషన్, సైకోసిస్ మొదలగు మానసిక వ్యాధుల లక్షణాలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చికిత్స గురించి తెలియజేశారు. అనంతరం వైద్యాధికాలకు సర్టిఫికెట్ ప్రధానం చేసారు.

ఈ కార్యక్రమంలో మానసిక వైద్య నిపుణులు డాక్టర్ నితిన్, డాక్టర్ మదన్మోహన్ , డాక్టర్ యాకూబ్ పాషా, డాక్టర్ ఉమాశ్రీ, డాక్టర్ వాణిశ్రీ, భాగ్యలక్ష్మి, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ఇష్టానుసారం మాట్లాడితే సహించేది లేదు

నవతెలంగాణ-ధర్మసాగర్



నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పైన స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ఇష్టం వచ్చినట్లు మాటలు మాట్లాడితే ఊరుకునేది లేదని టిపిసిసి సభ్యులు గంగారపు అమతరావు మండిపడ్డారు. శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సింగపురం ఇందిరా ఆదేశాల మేరకు మండల అధ్యక్షులు గుర్రపు ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారత రాజ్యాంగంలో పొందుపరిచిన విధంగా ప్రజాస్వామ్యకబద్ధంగా కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిందన్నారు. స్థానిక బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే కడియం శ్రీహరి తొందరపాటుతనంతో ప్రభుత్వం ఏర్పడక ముందే మూడు ఆరు నెలల్లో బీఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని చోద్యం చెప్పడం విడ్డూరంగా ఉందని మండిపడ్డారు.

ప్రజాస్వామ్య దేశంలో ప్రజల పూర్తి మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పరచుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం పై ముఖ్యంగా ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి పై టిఆర్ఎస్ పార్టీ యాజమాన్యం ఎన్ని కుట్రలు పడిన,ఎంత అసూయపడిన వారి చేతి రోమాలను కూడా తీయలేరని అన్నారు. ఈ సమావేశంలో మహిళ కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు యామిని సురేష్, కొలిపాక దుర్గయ్య, చోల్లేటి కష్టారెడ్డి, రావుల వెంకట్ రెడ్డి, మాచర్ల రవీందర్, మాచర్ల రవీందర్, రేమిడి శ్రీనివాస్ రెడ్డి,బొడ్డు వసంత్ కుమార్,తిరుపతి, మాజీ ఎంపీటీసీలు అంకం రాజకుమారి, కొలిపాక లక్ష్మిమాధవరెడ్డి,తిరుపతి,గాజుల సదానందం తదితరులు పాల్గొన్నారు.

జెడ్పీలో బీఆర్ఎస్, కాంగ్రెస్‌ల మధ్య వాగ్వాదం

నవతెలంగాణ-వరంగల్





జిల్లా పరిషత్‌లో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. గురువారం ఉదయం 11 గంటలకు ప్రారంభించిన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం మధ్యాహ్నం 1.05 నిమిషాలకు ముగిసించారు. జిల్లా సమగ్ర అభివృద్ధి లక్ష్యంగా ప్రజాప్రతినిధులు, అధి కారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా పరి షత్ చైర్పర్సన్ గండ్ర జ్యోతి అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రం లోని జిల్లా పరిషత్ సమావేశ హాలు లో జిల్లా పరిషత్ గండ్ర జ్యోతి అధ్యక్షతన జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వ్యవసాయం, ఉద్యానవనం, విద్య, వైద్య ఆరోగ్యం, విద్యుత్తు, మిషన్ భగీరథ త్రాగునీరు తదితర శాఖల ద్వారా జిల్లాలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రగతిని సంబంధిత శాఖల జిల్లా అధికారులు సమావే శంలో వివరించారు.ఈ సందర్భంగా ఎంపీపీలు, జెడ్పీటీసీలు మాట్లాడుతూ వారివారి మండలాల్లో ముఖ్యంగా అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా పంట నష్టం వాటి ల్లిందని, నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఎకరాకు 10 వేలు నష్టపరిహారం అందించి రైతు లను ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

జిల్లాలో ఉద్యానవన శాఖ ద్వారా ఆయిల్ పామ్ సాగు పై రైతులకు 2 వేల,210 ఎకరాలు కాగా 1670 ఎక రాలు ఇప్పటివరకు రైతులు ఆయిల్ ఫామ్ సాగు చేస్తున్నారని సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ మంజూరు చేస్తున్నామని అరటి, బొప్పాయి, డ్రాగన్ ఫ్రూట్ నిర్దేశించిన టార్గెట్ మేరకు చర్యలు తీసుకున్నామని ఉద్యానశాఖ అధికారి శ్రీనివాసరావు వివరించగా ప్రజా ప్రతినిధులు ఆయిల్ ఫామ్స్ సాగువల్ల రైతులకు ఎంతో మేలు మేలు జరుగుతుందన్నారు. అనంతరం వైద్య ఆరోగ్యశాఖ చేపడుతున్న కార్యక్రమాలపై జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ వెంకటరమణ వివరిస్తూ ప్రజా రోగ్య రక్షణ ధ్యేయంగా పనిచేస్తున్నామని ఇందులో మహిళా ఆరోగ్యం ప్రాధాన్యత నిస్తూ ప్రభుత్వ ఆసుపత్రిలోనే ప్రసవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటూ న్యూట్రిషన్ కిట్స్ అందిస్తున్నామని వివరించగా ప్రజా ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రులు తెరచిఉంచాలని ఎప్పటికీ ప్రజలకు అందుబాటులో ఉండి తేలు, పాముకాటు మందులు అందుబాటులో ఉంచుకోవాలని దీనితోపాటు ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని ఈ సమావేశంలో వివరించారు.

జిల్లావిద్యాశాఖ అధికారి వాసంతి విద్యాశాఖ సమాచారాన్ని వివరిస్తూ బయోమెట్రిక్ ద్వారా విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరు ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మన ఊరు మనబడి కార్యక్రమం ద్వారా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించామని చెప్పగా ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల విషయంలో పైరవీచేసిన వారికి అనర్హులకు గుర్తింపునిచ్చా రని ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు జిల్లా విద్యాశాఖ అధికారి సమాధానమిస్తూ ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డుల విషయంలో పైరవీలకు తావు లేకుండా ఆన్లైన్ ద్వారా దరఖాస్తు చేసుకున్న వారికే మూడు క్యాటగిర్లు వారీగా నామినేట్ చేసి వారికే అవార్డులు ఇవ్వడం జరిగిందని వివరించారు. క్రమశిక్షణ గల విద్యా బోధనతో కార్పొరేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్య మైన గుణాత్మక విద్యను అందించాలని విద్యాశాఖ అధికారి గారికి తమ వాదనలను వినిపించారు. పెద్ది స్వప్న మాట్లా డుతూ యూనియన్లు వల్ల ఉపాధ్యాయ వ్యవస్థ కుంటుపడుతుందని ఉపాధ్యాయ స్థానికంగా ఉండి ప్రభుత్వ పాఠశాలలో మంచి విద్యా బోధన జరగాలని కోరారు.అనంతరం ఇరిగేషన్ విభాగం ద్వారా అభివృద్ధి కార్యక్రమాల సమాచారాన్ని విన్న జెడ్పీటీసీలు, ఎంపీపీలు మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికి తాగునీటి ఇచ్చే కార్యక్రమం ప్రజల్లో మంచిస్పందన లభించిందని ఈ పథకాన్ని సమర్ధవంతంగా కొనసాగించాలంటే తాగునీటి పైప్లైన్ లీకేజీ లేకుండా ఎప్పటికప్పుడు మరమ్మ త్తులు చేసి ప్రతిఇంటికి నల్ల నీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని ఇరిగేషన్ శాఖను సభ్యులు కోరారు అనంతరం జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ ద్వారా చేపడుతున్న క్రీడా ప్రాంగ ణాలు ,పల్లె ప్రగతి ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు అందుతున్న వేతనాలు సోషల్ ఆడిట్ సంబంధిం చిన సమాచారాన్ని ఆ శాఖ ద్వారా అధికారుల ద్వారా విన్న అనంతరం సభ్యులు మాట్లాడుతూ వైఫల్యాలను గుర్తించి ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యత నివ్వాలని ఈ సమావేశం ద్వారా చెప్పారు. విద్యుత్ విభాగం ద్వారా చేపడు తున్న అభివద్ధి కార్యక్రమాలపై అబ్దుల్ వహీద్ టీఎస్ ఎన్పీడీసీఎల్ ఎస్సీ మాట్లాడుతూ 59 రైతు వేదికలకు 49 విద్యు త్ కనెక్షన్లు ఇచ్చామని, హెచ్‌పీ,ఎల్‌టీ విద్యుత్ సరఫరా అవుతుందని నాయి బ్రాహ్మణులకు అర్హ్హ త మేరకు విద్యుత్ సరఫరా చేస్తున్నామని గిరి వికాస పథకం ద్వారా విద్యుత్ అందిస్తున్నామని వివరించారు.

ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ గండ్ర జ్యోతి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజల అభి వద్ధి కోసం అనేక అభివద్ధి, సంక్షేమ పథకాలను అమలు పరచాలని కోరుకుంటూ గత నెలలో ఇచ్చిన ప్రకటన ఆధారంగా అభి వద్ధి పథకాలపై నోట్స్ తయారు చేసుకుని ప్రజా ప్రతినిధులకు అందించి సాంప్రదాయ బద్ధంగా నిర్వహించుటకు చర్యలు తీసుకున్నామని చెప్పారు సభ్యులకు ప్రజాప్రతిని ధులకు అధికారులకు ప్రజలకు సేవ చేసే విధంగా మంచి మౌలిక సదుపాయాలు కల్పించే విధంగా జిల్లా, రాష్ట్రం బాగుండా లని పగడ్బందీగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

గత నాలుగు ఏళ్ల నుండి వరంగల్ జిల్లా పరిషత్ కు మంచి పేరు ఉందని నూతన ప్రభుత్వ హామీలు ప్రజల్లో మంచి స్పందన రావాలని కోరు కుంటూ ప్రతి మూడు నెలలకు ఒకసారి జిల్లా పరి షత్ సర్వసభ్య సమా వేశం నిర్వహిస్తున్నామని తెలిపారు. 9.1/2 ఏళ్ల కాలంలో అనేక అభివద్ధి జరిగిం దని ప్రజా ప్రతి నిధులు అధికారులు జిల్లాలో గ్రామాలు మండ లాల్లో మంచి సేవలు అందిం చాలని ప్రజాసేవ లక్ష్యంగా పనిచేయాలని వివరిం చారు ఈ సర్వసభ్య సమావేశ రిజల్యూషన్స్ కేంద్రానికి పంపించే విధంగా చర్యలు చేపడతామ న్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో రామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇందిరమ్మ రాజ్యంలో సేవకుడిగా ఉంటా : ఎమ్మెల్యే దొంతి

- నర్సంపేటలో దొంతికి ఘనస్వాగతం.. విజయోత్సవ ర్యాలీ



నవతెలంగాణ-నర్సంపేట

ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సేవకుడుగా పనిచేస్తానని అన్నారు. శుక్రవారం కాంగ్రెస్ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. గిన్నిబావి నుండి ప్రారంభమైన విజయోత్సవ ర్యాలీ ద్వారా దొంతి నర్సంపేట పట్టణానికి చేరుకున్నారు. అంబేద్కర్ సెంటర్లో ర్యాలీని ఉద్దేశించి నుండి మాట్లాడారు. 2004 నుంచి 2014 వరకు ఇందిరమ్మ రాజ్యం కొనసాగిందన్నారు. ప్రత్యేక తెలంగాణ ఉద్యమ ఫలితంగా సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిందన్నారు. గడిచిన పదేండ్లలో యేండ్లలో తెలంగాణ ప్రజల ఆశించిన రీతిలో ఫలితం దక్కలేదన్నారు. అందుకే తిరిగి ప్రజలు ఇందిరమ్మ రాజ్యం కోసం కాంగ్రెస్ ను గెలిపించుకున్నారన్నారు. నర్సంపేటలో 56ఏళ్ల తర్వాత చేతిగుర్తుపై ఓటేసి గెలిపించడం శుభపరిణామమన్నారు. తనను మరోసారి ఎమ్మెల్యేగా గెలిపించినందుకు కతజ్ఞతలు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఆరు గ్యారెంటీలను నియోజకవర్గ ప్రజలందరికీ అందించడంలో కషి చేస్తానన్నారు. ఆరు గ్యారెంటీలు వందరోజుల్లో ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. నియోజకవర్గ అభివద్ధి ధ్యేయంగా ముందుకు సాగుతామన్నారు. తన గెలుపుకు కషి చేసిన ప్రతి కార్యకర్త ఆశలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎంఎఆర్ ఫంక్షన్ హాలు లో నిర్వహించిన అభినందన సభలో కార్యకర్తలు ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నా ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, తక్కళ్లపెళ్ళి రవీందర్ రావు, పెండెం రామానంద్, వేముల సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఈడి బల్బులతో విద్యుత్ ఆదా

నవతెలంగాణ-హసన్‌పర్తి



విద్యుత్ ఆదా కోసం వినియోగదారులు ఎల్ఈడీ బల్బులను వాడాలని గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్ కందుకూరి సంజీవ్ అన్నారు. గ్రేటర్ 66వ డివిజన్ కేంద్రం హసన్‌పర్తి పాత మార్కెట్ రోడ్ శ్రీరాజరాజేశ్వం స్వామి దేవస్థానం ఆవరణలో గత రెండు రోజులుగా ఫైన్ ఇండియా కంపెనీ వారు విద్యుత్ ఆదా కోసం ప్రతి వినియోగదారు విద్యుత్ మీటర్‌పై ఐదు తెల్ల ఎల్ఈడీ బల్బులని సబ్సిడీపై రూ.125లకే అందజేస్తున్నారు. ఈ సందర్భంగా ఎల్ఈడీ బల్బుల పంపిణీని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఫైన్ ఇండియా కంపెనీ వారు సబ్సిడీపై అందజేస్తున్న ఎల్ఈడీ బల్బులను ప్రతి వినియోగదారుడు వినియోగించుకొని విద్యుత్ ఆదాకు సహకరించాలన్నారు.

ఈ కార్యక్రమంలో ఎల్ఈడీ కంపెనీ సూపర్‌వైజర్లు రామక్రిష్ణ, ఎంప్లాయిస్ శ్రీనివాస్, రఘు, ఆనంద్, సాయి, గణేష్, తదితరులు పాల్గొన్నారు.

కామర్స్ జాతీయ సదస్సు బ్రోచర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ

వాణిజ్యశాస్త్ర ఆధ్వర్యంలో జనవరి 8, 9 తేదీల్లో 'రోల్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ ఇన్ ప్రమోటింగ్ ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్షిప్ ఇన్ ఇండియా' అనే అంశంపై నిర్వహించను జాతీయ సదస్సు బ్రోచర్‌ను కేయూ వీసీ రమేష్ శుక్రవారం ఆవిష్కరించారు. పింగళి ప్రభుత్వ మహిళా కళాశాల (స్వయం ప్రతిపత్తి) వడ్డేపల్లిలోని వాణిజ్య శాస్త్ర విభాగంలో జనవరి 8,9 తేదీల్లో జాతీయ సదస్సు జరుగుతుందని కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ చంద్రమౌళి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న ఆసక్తి కలిగి ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అసోసియేట్ ప్రొఫెసర్లు, వివిధ యూనివర్సిటీలలో పనిచేస్తున్న ప్రొఫెసర్లు డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న అధ్యాపకులు ఈ జాతీయ సెమినార్కు హాజరై మీ యొక్క అమూల్యమైన అంశములను ఆర్టికల్ ద్వారా ప్రజెంట్ చేయాలని కోరారు. పాల్గొనే అధ్యాపకులు డిసెంబర్ 20వ తారీకు లోపు ఈ మెయిల్ కు pinglecommercesem24@gmail.com పంపించాలని సూచించారు. ఈ బ్రోచర్ ఆవిష్కరణ కేయూ రిజిస్టర్ ప్రొఫెసర్ శ్రీనివాసరావు, వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ జి.సుహాసిని, సదస్సు కన్వీనర్ డాక్టర్ జి. రజిత, కో కన్వీనర్స్ డాక్టర్ సిహెచ్ భాస్కర్, బి.శిరీష, కంప్యూటర్ ఇంచార్జ్ డాక్టర్ సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి పరామర్శ



నవతెలంగాణ-ఆత్మకూరు

కాంగ్రెస్ పార్టీ ఆత్మకూరు మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు తల్లి సౌందర్య గత వారం గుండెపోటుతో మృతి చెందగా బాధిత కుటుంబాన్ని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఈ సందర్భంగా కార్యకర్తలను ఎవరికైనా ఆపద వచ్చిన ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరిగినా నా పిల్లలుగా కాపాడు కుంటానని తెలియజేశారు.

గద్దె కూల్చి న వారిపై చర్యలు తీసుకోవాలి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ పరిధిలోని 14వ డివిజన్ ఎస్సార్ నగర్ లో బీఆర్ఎస్ జెండా గద్దె కూల్చిన వారిపై తగిన చర్యలు తీసుకోవాలని డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ శుక్రవారం కోరారు. జెండా గద్ద కూల్చిన వారిపై స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశామని వారిపై చర్యలుత తీసుకోవాలని కేతిరి రాజశేఖర్, పసులది మల్లయ్య తెలిపారు.

బాల మేధావులను గుర్తించాలి

నవతెలంగాణ-శాయంపేట



బాలలలో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి బాల మేధావులను తయారు చేయాలని యూనిట్ మేనేజర్ ప్రియాంక రెడ్డి అన్నారు. మండలంలోని గట్లకానిపర్తి గ్రామంలో డబ్ల్యూ డబ్ల్యూ ఎఫ్ ఆర్థిక సహాయంతో, ఎఫ్ పి సి ఎల్ బిసిఐ ప్రాజెక్టు ద్వారా బాల కార్మికుల అవగాహన సదస్సు శుక్రవారం నిర్వహించగా ముఖ్యఅతిథిగా ఆమె పాల్గొని మాట్లాడారు. అనంతరం బాలబాలికలకు స్టాఫ్ చైల్డ్ లేబర్ అనే కాన్సెప్ట్ పై డ్రాయింగ్ కాంపిటీషన్ నిర్వహించారు. విజేతలకు డిక్షనరీ, స్పోకెన్ ఇంగ్లీష్ బుక్స్, నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కర్ణాకర్ రెడ్డి, ఉపాధ్యాయులు భాస్కర్, విజయ్, శారద, వసంత, ఫీల్డ్ ఫెసిలిటర్లు కుక్కల కల్పన, పోతు సునీల్, తరాల తిరుపతి పాల్గొన్నారు.

విద్యార్థులు ఆత్మవిశ్వాసంతో ఉన్నతంగా ఎదగాలి

నవతెలంగాణ-ఎన్జీవోస్ కాలనీ



విద్యార్థులు విద్యార్థి దశనుండే ఉన్నతమైన ఆలోచనలు, ఆత్మవిశ్వాసంతో విజయాలు సాధించాలని మోటివేషనల్ స్పీకర్, హనుమకొండ సీడబ్ల్యూసీ సభ్యులు, కజాంపురం దామోదర్ అన్నారు. శుక్రవారం వడ్డేపల్లిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అ సోసియేషన్, ఓరుగల్లు కన్స్యూమర్ ప్రొటెక్షన్ కౌన్సిల్ సంస్థల ఆధ్వర్యంలో హెచ్ఎం కుంట రవి అధ్యక్షతన ఏర్పాటు చేసిన 'సంస్కార వికాస శిక్షణ' కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు ఒక ఉన్నతమైన లక్ష్యాన్ని ఎన్నుకొని తదనుగుణంగా ప్రణాళికను చేసుకొని ఆత్మవిశ్వాసంతో తమ గమ్యాన్ని చేరుకోవాలని సూచించారు. విద్యార్థులు తమ లక్ష్యం 'ఉన్నతంగా ఎదగడం' అని మరిచిపోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సంస్థ కార్యదర్శి తేరాల యుగంధర్, ఉపాధ్యాయులు కందకట్ల సురేష్, ట్రైనీ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రభుత్వ భూమిని రక్షించి పేదలకు పంపిణీ చేయాలి

- సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎం.చుక్కయ్య



నవతెలంగాణ-కాజీపేట

ప్రభుత్వ భూములను కబ్జాదారుల నుండి రక్షించి అట్టి భూములను నిరుపేదలకు పంపిణీ చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.చుక్కయ్య అన్నారు. కాజీపేట మండల పరిధిలోని దర్గా కాజీపేట ప్రాంతంలో గల సర్వే నెంబర్ 206 లో గల 7-08 ఎకరాల ప్రభుత్వ స్థలాన్ని కొందరు భూ కబ్జాదారులు, రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జా చేయడానికి భూమిని చదును చేస్తున్నారని, అట్టి భూమిని కబ్జాదారుల నుండి రక్షించి పేద ప్రజలకు పంపిణీ చేయాలని శుక్రవారం సిపిఎం నాయకులు కాజీపేట తాసిల్దార్ ను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుక్కయ్య మాట్లాడుతూ ప్రభుత్వ భూమిని కబ్జాదారులు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని, అట్టిభూమిని రెవెన్యూ అధికారులు హద్దులు నిర్వహించి చుట్టూ ఫెన్సింగ్ ఏర్పాటుచేసి, ఇండ్లు లేని పేద ప్రజలకు అట్టి భూమిని పంపిణీ చేయాలని కోరడం జరిగిందన్నారు. న్యూ శాయంపేట కందులబండ ప్రాంతంలో గల సర్వేనెంబర్ 579, 599 గల ప్రభుత్వ భూమి ఆక్రమిస్తున్నారనీ, కొంత భాగం ఇల్లు లేని నిరుపేదలు గత తొమ్మిది నెలలుగా చిన్నచిన్నగుడిసెలు వేసుకుని నివసిస్తున్నారు, వారికి కనీస సౌకర్యాలు కల్పించి, పట్టాలు అందజేయాలని లేనిచో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన పోరాటాలు నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు ఓరుగంటి సాంబయ్య జంపాల రమేష్ పాల్గొన్నారు.

మల్లికాంబ మనోవికాస కేంద్రం సేవలు వెలకట్టలేనివి : కలెక్టర్ సిక్తాపట్నాయక్

నవతెలంగాణ-హనుమకొండ



విభిన్న ప్రతిభావం తులు బుద్ధి మాంద్యత గల విద్యార్థుల అభివద్ధి, పునరావాస సహాయ కార్యక్రమాలు అమలు చేస్తున్న మల్లికాంబ మనోవికాస కేంద్రం సేవలు వెలకట్టలేనివని జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం అంతర్జాతీయ దివ్యాంగుల వారోత్సవాలలో భాగంగా హన్మకొండ మల్లికాంబ మనోవికాస కేంద్రంలో మానసిక దివ్యాంగుల దినోత్సవాన్ని పిల్లల వేషధారణ,సాంస్కృతిక కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హనుమకొండ జిల్లా కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మానసిక దివ్యాంగులను ఇంత అందంగా తయారు చేసి వారిని చూపించడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఈ సంస్థ కి మా తరుపున ఎల్లపుడు సహాయ సహకారాలు ఉంటాయన్నారు. సామాజిక సహతో వారిని ఓర్పుతో సాకుతూ విద్యాబుద్ధులు నేర్పిస్తూ, మానసిక పరిపక్వత వచ్చేలా కృషి చేస్తూ అభ్యున్నతి కోసం మనో వికాస కేంద్రం విశేష సేవలు అందిస్తోండడం అరుదైన విషయమన్నారు. ప్రత్యేక అవసరాలు గల వారి కోసం అందిస్తున్న అభివద్ధి,సంక్షేమ, పునరావాస సేవలను సంస్థ ప్రతినిధులు కలెక్టర్ గారికి వివరించారు.నత్యాలు చేసిన పిల్లలకు బహుమతులు అందించారు.

జిల్లా సంక్షేమ అధికారి మధురిమ మాట్లాడుతూ వికలాంగుల శాఖ నుండి పూర్తి సహాయ సహకారాలు ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లికాంబ నిర్వాహకులు బండా రామలీల, ప్రో, పద్మ గసదానందం, కోడం కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాస్వామ్య విలువలతో పాలించాలి

నవతెలంగాణ-ధర్మసాగర్



ప్రజాస్వామ్యబద్ధంగా స్థానిక ఎమ్మెల్యే కడియం శ్రీహరి ప్రజాస్వామ్య విలువలకు కట్టుబడి పరిపాలించాలని జన పోరాట సమితి వ్యవస్థాపక అధ్యక్షులు బొడ్డు భరత్ హితవు పలికారు.శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, ఎమ్మెల్యే రాజాసింగ్‌లు తెలంగాణలో నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వాన్ని ఆరునెలల్లో కూలిపోతుంది అని మాట్లాడడం సరైనది కాదని ఈ వ్యాఖ్యలను జన పోరాట సమితి తీవ్రంగా ఖండిస్తుందన్నారు. ప్రభుత్వాలను కూల్చేందుకు కడియం శ్రీహరి ఎంతటికైనా దిగజారుతాడని ఆయన మాటల్లోనే అర్థం చేసుకోవచ్చున్నారు. ప్రజాస్వామ్య బద్ధంగా ప్రజలు మార్పు కోరుకొని కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చారన్నారు. ఈ సమావేశంలో ప్రభాకర్ రవీందర్, వేణుగోపాల్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

హంతకులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-కాజీపేట

దళిత మహిళను హత్య చేసిన నిందితులను కఠినంగా శిక్షించాలని కాజీపేట అరుంధతి మాదిగ కులసంక్షేమసంఘం అధ్యక్షులు సిలువేరు విజయ్ భాస్కర్ అన్నారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ నల్లగొండ మండలం వెలుగుపల్లిలో వల్లందాసు మంజుల (35) అనే దళిత వివాహితను అత్యంత దారుణంగా హత్య చేసిన హంతకులను కఠినంగా శిక్షించాలన్నారు. హత్యకు పాల్పడిన వారిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేయాలని, బాధిత కుటుంబానికి రూ.50 లక్షల ఆర్థిక సహాయం, ప్రభుత్వ ఉద్యోగం, మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో భూశపాక శ్రీనివాస్, సదరం మహేష్, నర్మెట్టా వేణు, కటుకురి శ్రీనివాస్, కలకోటి శ్రీనివాస్, పాకల చంద్రశేఖర్, మల్లేష్, రాజ్‌కుమార్, జానీ తదితరులు పాల్గొన్నారు.

అన్నిశాఖల సమన్వయంతో ఎన్నికలు విజయవంతం

- జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్



నవతెలంగాణ-నయీంనగర్

అన్నిశాఖల అధికారులు, సిబ్బంది సమన్వయంతో పని చేయడంతో అసెంబ్లీ ఎన్నికలు విజయవంతమైనట్లు జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పేర్కొన్నారు. శుక్రవారం హనుమకొండ అంబేద్కర్ భవన్‌లో తెలంగాణ రాష్ట్ర శాసనసభ సాధారణ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంపై ఎలక్షన్ సక్సెస్‌మీట్‌ను శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో అధికారులు, సిబ్బంది ఎంతో కష్టపడి పని చేశారని పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో ముున్ముందు రానున్న ఎన్నికలను కూడా విజయవంతం చేసేందుకు సమన్వయంతో అధికారులు సిబ్బంది పని చేయాలని కోరారు. ఎన్నికల విధులలో పాల్గొన్న ప్రతిఅధికారి వారికి అప్పగించిన బాధ్యతలను విజయవంతంగా నిర్వర్తించారని పేర్కొన్నారు. హనుమకొండ జిల్లాలోని రెండు నియోజకవర్గాలైన పరకాల, వరంగల్ పశ్చిమలో శాసనసభ ఎన్నికలను విజయవంతంగానిర్వహించడంలో రిటర్నింగ్ అధికారులు శ్రీనివాస్, రమేష్‌లు ఎంతో కృషి చేశారని వారికి ఈ సందర్భంగా అభినందనలు అని కలెక్టర్ తెలిపారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు సహకరించిన పోలీసుశాఖకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు. ముున్ముందు కూడా ఈ విధంగానే అన్ని శాఖలు సమన్వయంతో ఎలాంటి ఇబ్బందులు రాకుండా విధులు నిర్వర్తించి ఎన్నికల విజయవంతానికి కషి చేయాలన్నారు. జిల్లాలో ఎన్నికల నిర్వహణకు ఎక్కడ కూడా ఇబ్బందులు రాకుండా కృషిచేసిన అధికారులు, సిబ్బందికి కలెక్టర్ ధన్యవాదాలు తెలిపారు.

ఈ సందర్భంగా వరంగల్ నగర పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్‌ఝా మాట్లాడుతూ శాసనసభ ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో వివిధశాఖలఅధికారులు, సిబ్బంది ముఖ్యపాత్రను పోషించారని, ఎక్కడ కూడా చిన్న సమస్య తలెత్తకుండా సమష్టిగా పనిచేశారన్నారు. ఎన్ని కలను విజయవంతంగా నిర్వహించడంలో కషిచేసిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలిపారు. రాబోయే ఎన్నికలను ఇదే విధంగా సమిష్టిగా కృషిచేసి విజయవంతం చేయాలన్నారు.

ఈ సమావేశంలో హనుమకొండ జిల్లా అడిషనల్ కలెక్టర్ మహేందర్‌జీ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల విజయ వంతంగా నిర్వహించడంలో కలెక్టర్ కీలకపాత్రను పోషించారని తెలిపారు. ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలు, నిబంధనల ప్రకారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వివిధ శాఖల అధికారులు సిబ్బంది సమన్వయంతో జిల్లాలోని రెండు నియోజకవర్గాల్లో విజయవంతంగా ఎన్నికల ప్రక్రియ పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. పోలీసు, రెవెన్యూ, ఇతర విభాగాల అధికారులు సిబ్బందికష్టపడి పనిచేసి ఎన్నికల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా పరకాల, వరంగల్ పశ్చిమ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారులైన రెవెన్యూ డివిజనల్ అధికారులు శ్రీనివాస్, రమేష్, అదేవిధంగా ఏఆర్ఓలు, సెక్టోరియల్, నోడల్ అధికారులు ఎన్నికల కోడ్ మొదలుకొని, ఎన్నికల ప్రక్రియ మొత్తం పూర్తయ్యే వరకు ఎన్నికల విధి నిర్వహణలో వారికి అప్పగించిన బాధ్యతలు, అనుభవాలను వివరించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి, ప్రాజెక్టు డైరెక్టర్ ఆకవరం శ్రీనివాస్ కుమార్, వరంగల్ సెంట్రల్ జోన్ డిసిపి ఎం.ఎ.బారీ, హనుమకొండ ఏసిపి కిరణ్ కుమార్, జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ అబ్దుల్ హై, స్వీప్ నోడల్ అధికారి హరిప్రసాద్, తహశీల్దార్లు, ఎంపీడీవోలు, వివిధ విభాగాల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఖజానాను లూటీ చేసిన కేసీఆర్

- కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పని చేస్తుంది
- 9న రెండు గ్యారెంటీ పథకాలు అమలు
- భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు

నవతెలంగాణ-శాయంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పదేళ్ల పాలనలో మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్ర ప్రభుత్వ ఖజానాను కేసీఆర్ లూటీ చేసి అప్పుల కుప్పగా చేశారని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు విమర్శించారు. మండల పరిధిలోని కొప్పుల, మైలారం గ్రామాల్లో జరిగిన వివాహ వేడుకల్లో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించిన ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తుందన్నారు. ఈనెల 9న మధ్యాహ్నం నుండి రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణం, ప్రతిపేదవానికి రూ.10 లక్షలతో ఆరోగ్య శ్రీ వైద్య సేవలు రెండు గ్యారెంటీ పథకాలు అమలు కానున్నాయని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు చెల్లించే పరిస్థితిలో బడ్జెట్ లేదన్నారు. తెలంగాణ రాష్ట్ర సీఎం రేవంత్‌రెడ్డి పేదలపక్షాన నిలిచి ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తున్నారన్నారు. శాయంపేట మండలంలోని వాగవతలి గ్రామాలైన సాధోనిపల్లి, రాజుపల్లి, కాట్రపల్లి, గంగిరేణిగూడెం గ్రామాలకు ఆర్టీసీ బస్సు సౌకర్యం లేదని, వీటితోపాటు రెవెన్యూ గ్రామం కాట్రపల్లికి బస్సు సౌకర్యం కల్పించడానికి ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌తో మాట్లాడానన్నారు. బస్సుసౌకర్యం కల్పించడమే కాక, ప్రతిమహిళకు ఉచిత ప్రయాణం కల్పిస్తామని అన్నారు.

ఎమ్మెల్యేకు అభినందనల వెల్లువ

భూపాలపల్లి ఎమ్మెల్యేగా గండ్ర సత్యనారాయణ రావు భారీ మెజార్టీతో గెలిచి శుక్రవారం మండలంలో కొప్పుల, మైలారం, శాయంపేట గ్రామాలలో పర్యటించడంతో కాంగ్రెస్ నాయకులు శాయంపేట బస్టాండ్ కూడలిలో బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. బొకేలు అందించి శాలువాలతో సత్కరించారు. హనుమకొండలోని ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, పరకాల మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలేపల్లి శ్రీనివాస్‌రెడ్డి, మాజీ జెడ్పీటీసీ చల్లా చక్రపాణి, సర్పంచ్‌ల ఫోరం హన్మకొండ జిల్లా అధ్యక్షుడు అబ్బు ప్రకాశ్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి మారపల్లి రవీందర్, మాజీ ఎంపిటిసిలు కొమ్ముల భాస్కర్, నిమ్మల రమేష్, మాజీ సర్పంచ్ దుబాసి కష్ణమూర్తి, నాయకులు బాసాని ప్రకాష్, పోలేపల్లి అమరేందర్ రెడ్డి, అమ్మ వేణు, రావుల శ్రీనివాస్, వడ్డేపల్లి శ్రీనివాస్, మారపల్లి కట్టయ్య, యూత్ మండల అధ్యక్షులు సాదు నాగరాజు, కొమ్ముల విష్ణు, మల్లికార్జున్ ఎమ్మెల్యేను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నూతన ప్రభుత్వానికి 'టీఎన్జీవోస్' అభినందనలు

నవతెలంగాణ-సుబేదారి



టిఎన్జీవోస్ యూనియన్ హన్మకొండ జిల్లా సమావేశం కలెక్టరేట్లోని టీఎన్జీవో భవన్లో జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ,ఉపాధ్యాయ, పెన్షనర్ల కుటుంబాల ఆకాంక్షల మేరకు తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడంపై హన్మకొండ జిల్లా టీఎన్జీవో స్ యూనియన్ హర్షం వ్యక్తం చేస్తూ నూతన ప్రభుత్వానికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా హనుమకొండ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ మాట్లాడుతూ సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమ పథకాల అమలు కోసం ప్రభుత్వంతో కలిసి పని చేయడంలో ఉద్యోగు లుగా ముందుంటామని పేర్కొన్నారు. జిల్లా మంత్రులు ధనసరి అనసూయ (సీతక్క), కొండా సురేఖ, ఎమ్మెల్యేలకు హనుమకొండ జిల్లా టీఎన్జీవో యూనియన్ పక్షాన అభినందనలు తెలియజేస్తున్నామన్నారు. జిల్లా నూతన మంత్రులు, శాసనసభ్యుల నాయకత్వంలో జిల్లా అభివృద్ధి కొరకు అనునిత్యం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరీ సోమయ్య అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరి వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ కేంద్ర సంఘం నాయకులు శనిగరపు శ్యామ్ సుందర్, లక్ష్మీ ప్రసాద్, జిల్లా నాయకులు సలీం, రాజమౌళి, రాజేష్‌ఖన్నా, రాజేశ్వర్‌రెడ్డి, రాజీవ్, పైడి రాజు, శ్రీనివాస్, శివ, రఫీ తదితరులు పాల్గొన్నారు.

అంబాలలో వైన్‌షాపు ముందు గ్రామస్తుల ఆందోళన

నవతెలంగాణ-కమలాపూర్



వైన్‌షాపును తొలగించాలని అంబాల ప్రధాన రహదారిపై ఉన్న వైన్ షాపును వెంటనే తరలించాలంటూ గ్రామస్తులు ఆందోళనకు దిగారు. శుక్రవారం మండలం లోని అంబాల గ్రామం కాలనీలోని మహిళలు,పెద్దలు వైన్‌షాప్ ఎదుట బైఠాయించి వైన్‌షాప్‌ను ఇక్కడినుండి తరలించేవరకు షాపును ఓపెన్ చేయద్దని, ఆఫీసర్లు నిర్లక్ష్యం విడాలని నినదించారు. పలుమార్లు అధికారులకు చెప్పినా పట్టించుకోలేదని, వైన్ షాప్ కు వచ్చిపో యే మద్యం ప్రియులతో మహిళలకు ఇబ్బంది కలుగుతుందని, షాప్ పరిసర ప్రాంతాల్లో మూత్ర విసర్జన చేయడంతో దుర్వాసన వస్తుందని, భరించలేకపో తున్నామని వాపోయారు. గత వారం రోజుల క్రితం ధర్నా చేసినప్పటికీ, సంబం ధిత శాఖ ఆఫీసర్లు పట్టించుకోవడం లేదని, సమస్య పరిష్కారం అయ్యేవరకు ఆందోళన కార్యక్రమాలు చేపడతామన్నారు.

విషయంతెలుసుకున్న స్థానిక పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని కాలనీవాసులతో మాట్లాడి సమస్య పరిష్కారానికి చొరవచూపుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు పాల్గొన్నారు.

నేడు కిట్స్‌లో యాన్యువల్ గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

నవతెలంగాణ-హసన్‌పర్తి

మండలంలోని ఎర్రగట్టుగుట్ట కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల క్యాంపస్‌లో స్వయం ప్రతిపత్తి 39వ, 40వ (2018-2022 బ్యాచ్, 2019-2023 బ్యాచ్) యాన్యువల్ గ్రాడ్యుయేషన్ డే ప్లే ఫీల్డ్స్ వేడుకలను శనివారం నిర్వహిస్తున్నట్లు కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల గవర్నింగ్ బాడీ చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతరావు తెలిపారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన వివరాలను వెల్లడించారు. తెలంగాణవారు 5వ, 6వ అటానమస్ బ్యాచ్‌ల అకాడమిక్ అండ్ కోకరికులర్ యాక్టివిటీలలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా హైదరాబాద్ ఎల్‌టీ మైండ్ ట్రీ, ఎంటర్ ప్రైజెస్ క్లౌడ్ యాప్స్ సేల్స్ ఫోర్స్ గ్లోబల్ హెడ్ వైస్ ప్రెసిడెంట్ జూలూరి అమర్‌నాథ్ ముఖ్య అతిథిగా, కేయూ వరంగల్ పరీక్షల నియంత్రణాధికారి ప్రొఫెసర్ పి.మల్లారెడ్డి గౌరవ అతిథిగా హాజరవుతారని వెల్లడించారు. కిట్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ కె.అశోక్‌రెడ్డి మాట్లాడుతూ కిట్స్ గవర్నింగ్ బాడీ చైర్మెన్ కెప్టెన్ వి.లక్ష్మీకాంతారావు అధ్యక్షతన జరిగే కార్యక్రమంలో కిట్స్ వరంగల్ కోశాధికారి పి.నారాయణరెడ్డి గ్రేస్ చేస్తారని తెలిపారు. 2022, 2023 బిటెక్ విద్యాసంవత్సరం పూర్తి చేసి వివిధ ఇంజనీరింగ్ విభాగాల్లో అకడమిక్ అండ్ కో కరికులర్ యాక్టివిటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన 14 మంది విద్యార్థులకు బంగారు పతకాలు అందజేయడమే కాకుండా అకాడమిక్ ఇయర్ (ఏవై) 2018-22, 2019-23 బ్యాచ్‌లకు చెందిన, ఆన్ లైన్ ద్వారా రిజిస్టర్ అయిన విద్యార్థులు డిగ్రీ పట్టా పొందేందుకు తప్పకుండా వార్షిక గ్రాడ్యుయేషన్ డేలో వివిధ విభాగాల డీన్లు, వివిధ విభాగాల విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది, డిగ్రీలు, అవార్డులు పొందే విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కిట్స్ వరంగల్ రిజిస్ట్రార్, ప్రొఫెసర్ ఎం.కోమల్‌రెడ్డి, పరీక్షల నియంత్రణఅధికారి ప్రొఫెసర్ వి.రాజగోపాల్, అకడమిక్ అఫైర్స్ డీన్, ప్రొఫెసర్ కె.వేణుమాధవ్, డాక్టర్ బి.కిరణ్ కుమార్, కిట్స్ పీఆర్ఓ డాక్టర్ డి.ప్రభాకరాచారి తదితరులు పాల్గొన్నారు.

ప్రజల తీర్పును శిరసావహిస్తా : దాస్యం

నవతెలంగాణ-హన్మకొండ



వరంగల్ పశ్చిమ ప్రజల తీర్పును శిరసా వహిస్తానని పశ్చిమ నియోజకవర్గాన్ని శక్తి వంచన లేకుండా అభివద్ధి చేశానని ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని బీఆర్ఎస్ హనుమకొండ జిల్లా అధ్యక్షులు మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్భాస్కర్ అన్నారు. శుక్రవారం హనుమకొండ బాలసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఉన్నత పదవులు ఇచ్చినప్పటికిని ప్రజల మధ్యలో ఉంటూ ప్రజాసమస్యల పరిష్కారానికి పెద్దపీట వేశానని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు, అధికారపక్షంలో ఉన్నప్పుడు నాయకులను గౌరవిస్తూ పనులు చేయించడం జరిగిందన్నారు. గుడిసె వాసుల కోసం వామపక్షాలతో కలిసి పోరాడానని తెలిపారు. ముఖ్యమంత్రిగా ఎన్నికైన రేవంత్ రెడ్డిని, మంత్రులుగా ప్రమాణస్వీకారం చేసిన కొండా సురేఖ,సీతక్కలను, పశ్చిమ నియోజకవర్గంలో గెలిచిన నాయిని రాజేందర్ రెడ్డికి,ఎమ్మెల్యేలుగా గెలిచిన వారందరికీ శుభాకాంక్షలు తెలిపారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో నా గెలిపించేందుకు కృషి చేసిన కార్యకర్తలు, బూత్ కొన్వెనర్లకు, హౌస్ కొన్వెనర్లకు, డివిజన్ అధ్యక్షులకు, ఇన్చార్జిలకు, కార్పోరేటర్లకు, ముఖ్య నాయకులకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నాగుర్ల వెంకటేశ్వర్లు, సుందర్ రాజు యాదవ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ జనార్ధన్ గౌడ్, వివిధ డివిజన్ల కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

10న గోపా కార్తీక వన భోజనాలు

నవతెలంగాణ-హన్మకొండ

ఈనెల 10న గోపా కార్తీక వనభోజనాలను విజయవంతం చేయాలని గోపా వరంగల్ జిల్లా అధ్యక్షులు బైరి లక్ష్మీనారాయణ గౌడ్, హన్మకొండ జిల్లా అధ్యక్షులు చిర్ర రాజుగౌడ్ కోరారు. శుక్రవారం హన్మకొండ హంటర్ రోడ్ లోని గౌడ హాస్టల్ నందు హన్మకొండ,వరంగల్ జిల్లాల కమిటీల ఆధ్వర్యంలో విలేకరులతో మాట్లాడుతూ 10న ఆదివారం గోపా 21వ కార్తీక వన భోజన కార్యక్రమం ఖిల వరంగల్ మధ్య కోటలోని చిల్డ్రన్స్ పార్క్ లో ఉదయం 8:30 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు భక్తిశ్రద్ధలతో, సాంస్కృతిక, క్రీడలతో ఆటపాటలతో కార్యక్రమాలను ఏర్పాటు చేయబోతున్నామని ఈ కార్యక్రమంలో గౌడ సంఘం పెద్దలు,ఉద్యోగులు వ్యాపారస్తులు, యువకులు, విద్యార్థులు పెద్దసంఖ్యలో కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని హనుమకొండ వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గోపా జిల్లా అసోసియేటెడ్ అధ్యక్షులు డాక్టర్ బీమగాని లక్ష్మీనారాయణ గౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ బొమ్మెర కుమారస్వామిగౌడ్, ప్రధాన కార్యదర్శి డాక్టర్ తాళ్ళపెల్లి సురేష్ గౌడ్, కోశాధికారి చిర్ర ఉపేందర్ గౌడ్, పోషాల సురేందర్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్లమ్మ , పోచమ్మ ఆలయాల్లో చోరీ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని మాందారిపేట గ్రామంలోని శ్రీ రేణుక ఎల్లమ్మ, పోచమ్మ గుడిలలో గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని వ్యక్తులు గుడి గేటు తాళం పగలగొట్టి చోరీ చేసినట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు. ఎస్సై కథనం ప్రకారం మాందారిపేట గ్రామంలో ఇటీవలే గౌడ కులస్తులు తమ ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన అంగరంగ వైభవంగా నిర్వహించుకున్నారు. గురువారం అర్ధరాత్రి గుర్తుతెలియని దొంగలు గుడి గేటు తాళం పగలగొట్టి ఎల్లమ్మ తల్లి విగ్రహానికి ఉన్న జత బంగారం కమ్మలు, రెండు బంగారు పుస్తెలు, రెండు గ్రాముల వెండి మట్టెలు దొంగిలించినట్లు తెలిపారు. అదే గ్రామంలోని పోచమ్మ తల్లి విగ్రహానికి ఉన్న జత బంగారు కమ్మలు, బంగారం ముక్కుపుడక, బంగారు బొట్టు బిళ్ళ అపహరించినట్లు తెలిపారు. రెండు విగ్రహాలకు కలిపి మొత్తంగా 16 గ్రాముల బంగారం, రెండు గ్రాముల వెండి దొంగిలించినట్లు తెలిపారు. వీటి విలువ రూ.80 వేలు ఉంటుందని తెలిపారు. ఎల్లమ్మ తల్లి గుడిలో దీపం ముట్టియ్యడానికి గాజర్ల సదానందం వెళ్లగా గుడి తాళం పగలగొట్టి ఉండడంతో, గౌడ కుల సంఘం సభ్యులకు సమాచారం అందించగా, వారు వచ్చి పరిశీలించి దొంగతనం జరిగినట్లు గుర్తించారు. సదానందం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై దేవేందర్ తెలిపారు.

వన్యప్రాణులను వేటాడితే క్రిమినల్ కేసులు

నవతెలంగాణ-శాయంపేట

పకతిలో స్వేచ్ఛగా జీవించే వన్యప్రాణులను వేటాడితే చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని డిప్యూటీ రేంజ్ ఆఫీసర్ మైసయ్య హెచ్చరించారు. ఐఎఫ్ఎస్ లావణ్య, ఎఫ్ ఆర్ వో బిక్షపతి ఆదేశాల మేరకు మండలంలోని శాయంపేట, పత్తిపాక గ్రామాలలోని పాత నేరస్తుల ఇండ్లలో స్నేర్స్ డ్రైవ్ లో భాగంగా శుక్రవారం ఫారెస్ట్ అధికారులు ఆకస్మికంగా సందర్శించి ఇండ్లలో సోదాలు చేశారు. పక్షులు జంతువులను వేటాడడానికి వినియోగించే జాలీలు, వలలు, ఉచ్చులు లభ్యం కాగా, వాటిని స్వాధీనం చేసుకొని హనుమకొండలోని అటవీశాఖ కార్యాలయానికి తరలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వేటగాళ్లు తమ ఇండ్లలో వన్యప్రాణులను వేటాడడానికి వినియోగించే వలలు, ఉచ్చులు పాతవైనప్పటికీ ఇంట్లో నిల్వ ఉంచుకున్న వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ దాడుల్లో ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ లు బానోతు రతన్లాల్, బండి బలరాం, పోడెం సుగుణ పాల్గొన్నారు.

ప్రగతి భవన్ పేరు మార్చడం హర్షణీయం



నవతెలంగాణ-కొడకండ్ల

ప్రగతి భవన్‌ను మహాత్మ జ్యోతి రావుపూలే ప్రజా భవన్‌గా పేరు మార్చడం శుభపరిణామం అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బొమ్మగాని విక్రమ గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ సీఎం రేవంత్ రెడ్డి తీసుకున్న నిర్ణయం పట్ల యావత్ తెలంగాణ ప్రజల తరఫున సీఎంకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలోనే బీసీలను అభివృద్ధికి మహాత్మ జ్యోతిబాపూలే ప్రజా భవన్ వేదిక కావాలని వారు ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర నాయకులు, మండల నాయకులు తండ రమేష్ గౌడ్, గిరగాని కార్తీక్ గౌడ్, పాడిశెట్టి వెంకన్న గౌడ్, పోగుల సైదులు, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

స్వామి వారికి చక్రస్నానం





నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని జీడికల్ గ్రామంలో ప్రసిద్ధి గాంచిన శ్రీ వీరాచల జీడికంటి శ్రీ రామచంద్ర స్వామి దేవాలయంలో కార్తీక మాసం బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం వీరాచల గుట్ట పై ఉన్న జీడీ, పాల గుండాలలో శ్రీ రామచంద్రస్వామి వారికి చక్రస్నానం కార్యక్రమం అర్చకులు గట్టు శ్రీనివాస్ చార్యులు, మురళీకృష్ణచార్యులు, రాఘవచార్యులు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో ఈఓ శేషు భారతి, జూనియర్ అసిస్టెంట్ రాములు, రికార్డు అసిస్టెంట్ భరత్, మల్లేశం, సిబ్బంది భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



గులాబీ గుస్సా..?!

- పరాజయానికి బాధ్యులు ప్రజలే
- ఓటర్లు వెన్నుపోటు పొడిచారంటా..?
- సంక్షేమం కనిపించడం లేదా..? అంటూ రుసరుసలు
- కరెంటులో కేసీఆర్ కనిపించడం లేదా..?
- పింఛన్లు సరిపోవడం లేదా..? అంటూ దబాయింపు
- ఇది మానుకోట జిల్లాలో టీఆర్ఎస్ నేతల విశ్లేషణ

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రజా తీర్పును గౌరవిస్తాం... ప్రజలు ఇచ్చిన ప్రతిపక్ష పాత్రను నిర్వహిస్తాం... ప్రజల్లో ఉంటాం ప్రజా సమస్యలపై పోరాడుతాం...ఇది రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ ఓడిపోయిన తర్వాత టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు అన్న మాటలు. కానీ మహబూబాబాద్ జిల్లాలో పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. గులాబీ నేతలు ఇంకా అధికార దర్పం వీడడం లేదు. ప్రజలు తమకు ప్రతిపక్ష హోదా ఇచ్చిన విషయం జీర్ణించుకోలేకపోతున్నారు. అసెంబ్లీ ఎన్నికలలో ప్రజలు ఎందుకు తనకు ఓటు వేయలేదంటూ అసహనానికి గురవుతున్నారు. తాము ఇచ్చిన పింఛన్లు తీసుకుంటున్న వారికి తమకు ఓటు వేయడానికి చేతులు రాలేదా..? అంటూ రుసరసలాడుతున్నారు. నిరంతర ఉచిత విద్యుత్ ప్రవాహంలో కేసీఆర్ కనిపించడం లేదా..? త్రాగునీరు లేక గొంతు ఎండిపోయి కిలోమీటర్లు పరిగెత్తిన ప్రజలకు ఓటర్లకు కేసీఆర్ ఇస్తున్న మిషన్ భగీరథ నీటి దాహం తీరడం లేదా..? అంటూ ప్రశ్నిస్తున్నారు. కెసిఆర్ కిట్లు, రైతుబంధు, రైతు బీమాలో కేసీఆర్ ఇచ్చిన డబ్బులు కనిపించడం లేదా..? అంటూ నిలదీస్తున్నారు. ఇంజనీరింగ్, మెడికల్, హార్టికల్చర్ కళాశాలకు విలువ లేదా..? అంటూ విసర్లు విసురుతున్నారు. ప్రజలు ఇచ్చిన తీర్పును ఓటర్లు వేసిన ఓట్లను తమతప్పిదాలను సరి చేసుకుంటామని అంటూనే ఓటర్ల పై అసహనం వ్యక్తం చేస్తున్నారు. అధికారంలో ఉన్నంతకాలం అనుభవించిన గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ప్రజా ప్రతినిధులు తమ తప్పిదాలను మర్చిపోయారు. ప్రజల ఆవేదనను అర్థం చేసుకోలేకపోయామనే పశ్చాత్తాపం టిఆర్ఎస్‌లో కనిపించడం లేదు. ప్రజలకు తాము ఎంతో చేశామని ప్రజలు మాత్రం వెన్నుపోటు పొడిచారని నిందారోపణ చేస్తున్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు, అధికారులు, ఉద్యోగులు, ఉద్యమకారులు పడిన ఇబ్బందులను నాయకులు ఇంకా గ్రహించడం లేదు. ఈ పరిస్థితి ఎందుకు వచ్చింది అనే అంశంపై పూర్తి స్థాయి విశ్లేషణ జరగడం లేదు.కేవలం నిందారోపణ ప్రజలకు వేస్తున్నారు. లేదంటే అభ్యర్థుల అభ్యర్థులపై రుద్దుతున్నారు. ఓటమిలో టిఆర్ఎస్ నాయకులు అందరూ బాధ్యులు అనే విషయం మర్చిపోతున్నారు. ఎందుకంటే అభ్యర్థి మీద కోపం వస్తే ఒక మండలం, ఒక గ్రామం, రెండు గ్రామాలు మూడు గ్రామాలలో వ్యతిరేకత ఉంటుంది. కానీ నియోజకవర్గంలోని మొత్తం అన్ని పోలింగ్ స్టేషన్లో ఒకటి రెండు మినహా అన్ని పోలింగ్ స్టేషన్లో వరుసగా టిఆర్ఎస్ పరాభవం పాలైంది. సర్పంచులు, ఎంపీటీసీలు, ఎంపీపీలు, జెడ్పీటీసీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, మంత్రులు, నామినేటెడ్ పోస్టులో ఉన్న చైర్మన్, డైరెక్టర్లు ఓట్లు వేసి బాధ్యత తీసుకున్న గ్రామాలలో కూడా కాంగ్రెస్సే పైచేయి ఉంది, ఒకరిద్దరు మినహా ఏ ఒక్క ప్రజాప్రతినిధి గ్రామాలలో టిఆర్ఎస్ కు ఆధిక్యత రాలేదు. పార్టీ ప్రజలు ప్రభుత్వాన్ని అనుసంధానం చేయడంలో ప్రజా ప్రతినిధుల వైఫల్యం స్పష్టంగా కనిపిస్తుంది.ప్రజా ప్రతినిధులను తప్పుదోవ పట్టించడంలో కిందిస్థాయి లీడర్లు తమ వంతు పాత్ర పోషించారు. ప్రజా ప్రతినిధులకు గ్రామస్థాయి నుంచి సరైన ఫీడ్‌బ్యాక్ ఇవ్వకుండా మభ్యపెట్టారు. టిఆర్ఎస్‌కు ప్రతిపక్షం లేదని ప్రతిపక్ష పార్టీలో అసలు ప్రజా ప్రతినిధులు లేరని, తమకు ఎదురేలేదని, ఏది చేసినా నడుస్తుంది, ఎలా చేసినా ప్రజలు పడి ఉంటారు అనే సంకేతాలను ప్రజాప్రతినిధులకు అందజేశారు. సంక్షేమం పొందిన ప్రజల్లో విమర్శలు సంక్షేమ పథకాలు దక్కని ప్రజల్లో నైరాశ్యం నెలకొంది. డబుల్ గృహాల కోసం ఎదురు చూసి కనులు కాయలు కాశాయి. ప్రభుత్వ స్థలంలో వేసిన గుడిసెలను అధికారులు తొలగించారు. ఈ ప్రభుత్వం ఉంటే తమకు గూడు దక్కుతుందని ఆశ కోల్పోయారు. ఇది సామాన్య మధ్యతరగతి ప్రజల పరిస్థితి. దళిత బంధు ఇచ్చారు తప్ప గిరిజన బంధు ప్రకటించలేదని గిరిజన వర్గం దూరమైంది. రైతుల్లో రుణమాఫీ చేయలేదని రైతాంగ దూరమైంది. ఇకపోతే పట్టణాలలో సామాన్య ప్రజలకు 58, 59 జీవోలు రోడ్ల వెడల్పు కార్యక్రమాలు కుదిబండగా మారాయి. విద్యార్థులకు అందని ఉపకార వేతనాలు నిరుద్యోగులకు అందని ఉద్యోగాలు భవిష్యత్తులో ఉద్యోగాలు వస్తాయని ఆశ లేకపోవడం వ్యాపారంగంలో నెలకొన్నా అనిచితపరిస్తే అన్ని వస్తువుల ధరలు పెరగడం, కూరగాయలు, వంట సరుకులు, నిత్యావసర సరుకులు అన్ని రకాల వస్తువుల ధరలతో పాటు పెట్రోల్, డీజిల్ ధరలు ఆకాశాన్ని తాకడం ఇవన్నీ కారణాలుగా టిఆర్ఎస్ విశ్లేషించక పోతుంది. ఇకపోతే అభ్యర్థుల తప్పిదాలు కూడా అభ్యర్థులు ఎప్పుడూ తమ చుట్టూ భజన చేసే వారికి ప్రజాబలం లేని వారికి పార్టీలు మారిన వారికి ప్రాధాన్యత ఇచ్చారు. ఉద్యమకారులను నిజమైన లబ్ధిదారులను గుర్తించలేక పోయారనేది వాస్తవం. టిఆర్ఎస్ అధికారంలోకి రాకముందు కనీసం కాళ్లకు చెప్పు లేని వారు సైకిల్ లేని వారు టిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఇసుక దందాలు, మట్టి దందాలు చేసుకుంటూ కార్లకు, డబుల్ గృహాలకు ఓనర్లు అయ్యారు. ఇకపోతే ప్రతి సంక్షేమ పథకం అభివృద్ధి పథకాలు వెనుక పర్సంటేజీల దందా అనేది సామాన్య విషయంగా మారిపోయింది. గ్రామాలలో రియల్ ఎస్టేట్ వ్యాపారంలో ప్రజా ప్రతినిధులుపై చేయిగా మారి ప్రజలు ఇబ్బంది పడ్డారు. ఇలా చెప్పుకుంటూ పోతే సవాలక్ష కారణాలున్నాయి. ప్రధాన తప్పిదం టిఆర్ఎస్ కార్యకర్త నుండి నాయకుని వరకు అనేది జగమెరిగిన సత్యం. టిఆర్ఎస్ నాయకులు మాత్రం నింద ప్రజలపైన వేస్తున్నారు. ఓటర్లు వెన్నుపోటు పొడిచారని చేతులు దులుపుకుంటున్నారు. ఇప్పటికైనా బీఆర్ఎస్ నేతలు కళ్ళు తెరవకపోతే భవిష్యత్తులోని స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆపార్టీ టిడిపి స్థాయికి చేరే పరిస్థితి లేక పోలేదు.

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుని జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-నెల్లికుదురు

యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు కంకర అయ్యప్ప రెడ్డి జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు యూత్ కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గోగుల అశోక్ యాదవ్ తెలిపారు. శుక్రవారం మండల కేంద్రంలో యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో జన్మదిన వేడుకలను పురస్కరించుకొని కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకొని సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ జేల్లా వెంకటేష్, కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు గుగులోతు బాలాజీ నాయక్, ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మద్ది రాజేష్, యూత్ కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కొంపల్లి శ్రీశైలం యాదవ్ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి ఎంతగానో కృషి చేసిన వ్యక్తి అని అన్నారు. ఆయన పేదల పక్షాన నిలబడుతున్న వ్యక్తిని తెలిపారు. అటువంటి గొప్ప వ్యక్తి పుట్టిన వేడుకలను నిర్వహించుకోవడం సంతోషంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పట్నం శెట్టి నాగరాజు, మాజీ ఎంపీటీసీ ప్రకాష్, సీనియర్ నాయకులు ఇట్టే దేవేందర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు రేఖ అశోక్, మండల ప్రధాన కార్యదర్శి వీరభద్రు, మహేందర్,నరేష్, లక్ష్మీనారాయణ, యాకన్న, నాగరాజు, విజయేందర్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ వైస్ చైర్మన్‌ను పదవి నుండి తొలగించాలి

- సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు సుంచు విజేందర్



నవతెలంగాణ-జనగామ

నేర చరిత్ర గల తన భర్త జెడ్పీ వైస్ చైర్మన్ పదవిని అడ్డుపెట్టుకొని హత్యలకు పాల్పడుతున్నాడని వైస్ చైర్మన్ పదవి నుండి గిరబోయిన భాగ్యలక్ష్మిని వెంటనే పదవి నుండి తొలగించాల సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు చుంచు విజయేందర్ డిమాండ్ .చేశారు. ఈ మేరకు సీపీఎం బృందం శుక్రవారం జిల్లా కలెక్టర్‌తో పాటు జెడ్పి సీఈవోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా చుంచు విజేందర్ మాట్లాడుతూ జిల్లా ప్రజా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి ఇటీవల అకస్మాత్తుగా గుండెపోటుతో మరణించడం వలన అట్టి చైర్మన్ పదవిని జిల్లా వైస్ చైర్మన్ అయిన గిరబోయిన భాగ్యలక్ష్మికి చైర్‌పర్సన్ పదవి ఇచ్చే ఆలోచనలో ప్రభుత్వం ఉన్నందున ఇప్పటికే నేరచరిత్ర కలిగిన గిరబోయిన భాగ్యలక్ష్మి కుటుంబం గతంలో జెడ్పీ వైస్ చైర్మన్ పదవిని అడ్డం పెట్టుకొని బచ్చన్నపేట మండలం చిన్న రాంచర్ల గ్రామ శివారులో ఉన్న 174 సర్వే నెంబర్లు 8 ఎకరాల 10 గుంటల ప్రభుత్వ అసైన్డ్ భూమిని ఆక్రమించుకొని ఇది తప్పు అని ప్రశ్నించిన రిటైర్డ్ ఎంపీడీవో నల్ల రామకృష్ణయ్యను సుపారి గ్యాంగ్‌చే ఇచ్చి హత్య చేయించిన విషయంలో ప్రధాన నిందితుడిగా ఉన్న జెడ్పీ వైస్ చైర్మన్ భర్త ఆయన గిరబోయిన అంజయ్య మూడు నెలలు జైలుజీవితం గడపాడన్నారు.అలాగే ఆక్రమించిన భూములను చట్టబద్దం చేసుకోవడం కోసం కోర్టులను తప్పుదోవ పట్టిస్తున్న హత్య రాజకీయాలు చేస్తున్న భూ కబ్జాలు చేస్తున్న వారి కుటుంబం నుండి జిల్లా చైర్మన్ అయితే జిల్లాలో ఉన్న పేదల భూములను ప్రభుత్వ భూములను కబ్జా చేయడానికి వెనుకాడనన్నారు. అలాగే సుపారీ హత్యలు చేసే అవకాశాలు కూడా ఎక్కువగా ఉన్నాయన్నారు. కాబట్టి ఇలాంటి వ్యక్తులకు చైర్పర్సన్ అధికారం వస్తే జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలిగే ప్రమాదం ఉందన్నారు. కావున ప్రభుత్వం వెంటనే హత్య రాజకీయాలు, హత్యలు చేస్తూ భూకబ్జాలు చేస్తున్న కబ్జా కోరు కుటుంబ సభ్యులైన గిరబాయిన భాగ్యలక్ష్మికి జెడ్పీ చైర్పర్సన్ పదవి ఇవ్వకుండా ప్రభుత్వం వెంటనే ఆపాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఎం నాయకులు అన్నబోయిన రాజు, పర్వతం, నర్సింలు పాల్గొన్నారు.

కాంగ్రెస్‌ను విమర్శిస్తే పుట్టగతులుండవ్



- అవకాశవాది కడియం శ్రీహరికి ప్రజలు బుద్ధి చెబుతారు
- కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-రఘునాథపల్లి

మాజీ డిప్యూటీ సీఎం, ఎమ్మెల్సీ, ప్రస్తుత స్టేషన్‌ఘన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి కాంగ్రెస్‌ను విమర్శిస్తే పుట్టగతులు ఉండవని, ఏపార్టీ అధికారంలో ఉంటే అందులో ఉండే అవకాశవాది శ్రీహరి అని జనగామ జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు లింగాల జగదీష్ చందర్ రెడ్డి, ఎంపీపీ మేకల వరలక్ష్మి నరేందర్, కాంగ్రెస్ అధ్యక్షులు కోళ్ల రవి గౌడ్, యాదవ్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్ఆర్ ఫంక్షన్ హాల్లో జరిగిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ పేద ప్రజల కోసం నిరంతరం పోరాడే ఏకైక పార్టీ కాంగ్రెస్ అని, కాంగ్రెస్‌ను ఆదరించడం వల్ల అధికారంలోకి వచ్చిందని, 64 సీట్లతో ఉన్న కాంగ్రెస్‌ను విమర్శించే సత్తా ఎవరికి లేదన్నారు. మీకు కేవలం 36 సీట్లు వచ్చాయని వారు ఆరోపించారు. ఎమ్మెల్యే కడియం శ్రీహరికి దమ్ముంటే స్థానిక సంస్థ ఎన్నికలతో పాటు ఎన్ని ఎంపీ ఎన్నికల్లో సత్తా చాటాలని వారు హెచ్చరించారు. దళిత బంధు, బీసీ బంధు పేరిట 30 కోట్ల కుంభకోణం చేసిన మీ ఎమ్మెల్యే డాక్టర్ రాజయ్యను జైలుకు పంపడం ఖాయమన్నారు. అయ్యా కడియం శ్రీహరి మీ తీరు మారకపోతే ప్రజలు గుణపాఠం చెప్తారని వారు హెచ్చరించారు. నేను కడిగిన బంగారం అంటూ పేద ప్రజలను మోసం చేస్తున్న మీరు ఇప్పటికైనా ప్రవర్తన మార్చుకోవాలని వారు హెచ్చరించారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నిరంతరం అందుబాటులో ఉంటామని కాంగ్రెస్‌కి 94,000 ఓట్లు వేసిన ప్రజానీకానికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గాదె మహేందర్ రెడ్డి, మేకల నరేందర్, రచ్చ సోమనాథ్, బిక్షపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వెలిగిన విద్యుత్ దీపాలు

- 'నవతెలంగాణ' వార్తకు స్పందన



నవతెలంగాణ-పాలకుర్తి

మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ దీపాలు వెలిగాయి. అంధకారంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం శీర్షికన శుక్రవారం **'నవతెలంగాణ'**లో ప్రచురితమైన కథనానికి స్పందించిన ఆర్ అండ్ బి అధికారులు అంధకారంలో ఉన్న ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ దీపాలను వెలిగించారు. విద్యుత్ దీపాలు వెలిగించకపోవడంతో గత నాలుగు రోజులుగా ఎమ్మెల్యే కార్యాలయంతో పాటు పరిసర ప్రాంతాలు చీకటి మయంగా మారాయి. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో విద్యుత్ దీపాలను వెలిగించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు.

యువత స్వయం శక్తితో ఎదగడం అభినందనీయం

- మండల కేంద్ర సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి



నవతెలంగాణ-నెల్లికుదురు

యువత ఉపాధి ఎంచుకునేందుకు స్వయం శక్తితో ముందుకు వచ్చి హోటల్ నడపాలని ఎంచుకోవడం పట్ల అభినందనీయమని గ్రామ సర్పంచ్ బీరవెల్లి యాదగిరి రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని నెల్లికుదురు కేసముద్రం క్రాస్ రోడ్డు వద్ద ముత్యాలమ్మ తల్లి అనే పేరుతో హోటల్‌ను కురుమ రంజిత్ కుమార్ ఎంచుకున్న హోటల్‌ను శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చదువుకొని నిరుద్యోగిగా ఉండి ఉద్యోగాలు రాక ఇబ్బందులు పడుతున్న క్రమంలో యువకుడు ఒక మంచి ఉపాధి ఎంచుకొని జీవనానికి కొనసాగించేందుకు ముందుకు వచ్చిన యువకుని పట్ల గ్రామస్తులు హర్ష వ్యక్తం తెలియజేస్తున్నారన్నారు. యువత చెడు మార్గానికి వెళ్లకుండా సన్మార్గంలో వెళ్లేందుకు కృషి చేస్తున్నందుకు అతని అభినందించినట్లు తెలిపారు. ఈ హోటల్లో టీ, టిఫిన్‌తో పాటు భోజనం, కూరలు అందుబాటులో ఉంటాయని వీటిని ప్రజలు సద్వినియోగంచేసుకోవాలని కోరారు. ఆర్డర్లపై భోజనాలు తయారుచేయబడతాయన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్షుడు పులి రామచంద్రు, మండల ప్రధాన కార్యదర్శి వెన్నాకుల శ్రీనివాస్, మండల కో ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ రహమాన్, ఆ పార్టీ గ్రామ అధ్యక్షుడు గొట్టిముక్కుల ఆదిరెడ్డి, ప్రొప్రైటర్ కురుమ రంజిత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కామ్రేడ్ సువర్ణపాక పుల్లయ్య వర్ధంతి వేడుకలు



నవతెలంగాణ-గంగారం

మండలం మర్రిగూడెం గ్రామంలో శుక్రవారం సువర్ణపాక పుల్లయ్య 32వ వర్ధంతి సందర్భంగా మండల ప్రజా పరిషత్ అధ్యక్షురాలు సువర్ణపాక సరోజన జగ్గారావు, పెద్ద కుమారుడు సువర్ణపాక కాంతారావు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పెనక పురుషోత్తం, మర్రిగూడెం సర్పంచు మద్దెల సాంబయ్య, కోఆపరేషన్ సయ్యద్, కిసాన్ సెల్ అధ్యక్షులు ధనసరి సారయ్య, కాంగ్రెస్ సీనియర్ నాయకులు సువర్ణపాక సమ్మారావు, గొల్లపల్లి తనీషా, చేరుకుల కాంతారావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్ బాబును కలిసిన బ్రాహ్మణ సంఘం నాయకులు

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్ర మంత్రిగా నియమితులైన దుద్దిళ్ల శ్రీధర్ బాబును శుక్రవారం హైదరాబాదులో బ్రాహ్మణ అఫీషియల్ అండ్ ప్రొఫెషనల్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్ ఆధ్వర్యంలో బ్రాహ్మణ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం బొకే అందించి, శాలువాతో సత్కరించారు. బ్రాహ్మణుల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు. దానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించారు. ఈ సందర్భంగా సుధాకర్ మాట్లాడుతూ బ్రాహ్మణ సామాజిక వర్గం నుంచి శ్రీధర్ బాబుకు కీలక మంత్రి పదవి అప్పగించడం, రేవంత్ రెడ్డి మంత్రివర్గంలో ప్రాధాన్యత కల్పించడం గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో బ్రాహ్మణ సంఘం నాయకులు సీతారామయ్య, డాక్టర్ నగేష్, మధుసూదన్ రావు, కల్లూరి ప్రభాకర్, భాను శర్మ తదితరులు పాల్గొన్నారు.





ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయాన్ని పరిశీలించిన కడియం శ్రీహరి

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

నియోజకవర్గ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంను శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, అధికారులతో కలిసి పరిశీలించారు. ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత మొదటిసారి క్యాంపు కార్యాలయంకు రాబోతున్న క్రమంలో చేయవల్సిన పనులను గూర్చి అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వాసం రామ్మూర్తి, తహశీల్దార్ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, బూర్ల శంకర్, నీల గట్టయ్య, గట్టు రమేష్, సర్పంచుల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, మామిడాల లింగారెడ్డి ఎంపీటీసీలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



జెడ్పీ చైర్మన్ కుటుంబానికి కడియం, రాజయ్య పరామర్శ

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

జిల్లా పరిషత్ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి కుటుంబాన్ని శుక్రవారం ఎమ్మెల్యే కడియం శ్రీహరి, మాజీ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య పరామర్శించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్ రెడ్డి, రాజవరం సర్పంచ్ తిరుమల క్రిష్ణమోహన్ రెడ్డి, ఎంపీటీసీ లలిత శ్యాం కుమార్ రెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు మామిడాల లింగారెడ్డి, మాజీ జెడ్పీటీసీ స్వామినాయక్ తదితరులు పాల్గొన్నారు.



మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని కలిసిన జనగామ కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-జనగామ

మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన కోమటిరెడ్డి వెంకటరెడ్డిని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ మాజీ చైర్మన్ వేముల సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ భువనగిరి ఎంపీగా ఈ జనగామ ప్రాంతానికి సుపరిచితులన్నారు. జనగామ నియోజకవర్గ అభివృద్ధికి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎంపీ నిధుల నుండి నిధులు కేటాయించాలన్నారు.మంత్రిని కలిసిన వారిలో కాంగ్రెస్ పార్టీ జనగామ నియోజకవర్గ అధికార ప్రతినిధి రంగరాజు ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షుడు మినుకూరి మహేందర్ రెడ్డి,మాజీ కౌన్సిలర్ బత్తిని శ్రీశైలం పాల్గొన్నారు.

అంబేడ్కర్ మనవడిని కలిసిన ఇందిర

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

భారత రాజ్యాంగ నిర్మాత బాబా సాహెబ్ అంబేద్కర్ మనవడు ప్రకాష్ అంబేద్కర్‌ను టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, నియోజక వర్గ ఇంచార్జీ సింగపురం ఇందిర శుక్రవారం వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు.



బయోమెట్రిక్ కోసం బారులు తీరిన మహిళలు



నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వస్తే మహిళలకు 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ ఇస్తామని ప్రకటించడంతో మహిళలు తమ కనెక్షన్‌ను బయోమెట్రిక్ చేసుకునేందుకు శుక్రవారం స్థానిక గ్యాస్ ఏజెన్సీ వద్ద పెద్ద సంఖ్యలో బారులు తీరారు. గ్యాస్ ఏజెన్సీస్ వారు గ్యాస్ కనెక్షన్ ఉన్నవారు. బయోమెట్రిక్ చేయించుకోవాలని ఇచ్చిన పిలుపు మేరకు మహిళలు బయోమెట్రిక్ చేసుకునేందుకు తరలివచ్చారు. ఈఅవకాశం డిసెంబర్ 31 వరకే ఉండడంతో ప్రజలు ఆత్రుత చెందుతున్నారు. ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి ప్రమాణస్వీకారం చేసి తొలి సంతకం ఆరు గ్యారెంటీల ఫైలుపై చేయడంతో తమకు ఇక 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ వస్తుందని మహిళలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.

ఎమ్మెల్యేను మర్యాదపూరకంగా కలిసిన అమీజ్



నవతెలంగాణ-తొర్రూరు

పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినిరెడ్డి, పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంఛార్జి అనుమాండ్ల ఝాన్సీరెడ్డిని వారి నివాసంలో శుక్రవారం మహబూబాబాద్ జిల్లా మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీజ్ మర్యాదపూరకంగా కలిసి శాలువాతో సత్కరించి, పూల బొకే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలకుర్తి నియోజకవర్గంలో 40 ఏళ్ల చరిత్ర తిరగరాసిన అత్త, కోడలు అని కొని యాడారు. పదవి అవసరం లేదు ప్రజలకు సేవ చేసే తత్వం ఉండాలని అది వీరి వంశంలోనే ఉందని ఆయన పేర్కొన్నారు. కొద్ది రోజుల్లోనే పాలకుర్తి ప్రజల అభిమానాన్ని చూరగొని ఎమ్మెల్యేగా అత్యధిక మెజారిటీతో గెలుపొంది చరిత్ర సృష్టించారని అన్నారు.



ట్రస్ట్ ఆధ్వర్యంలో బ్లాంకెట్స్ పంపిణీ

నవతెలంగాణ-తొర్రూరు

తెలంగాణ రాష్ట్ర రెండవ ముఖ్యమంత్రిగా కాంగ్రెస్ తరపున ఎనుముల రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా కాంగ్రెస్ యువ నాయకుడు డాక్టర్ చిరంజీవి సహకారంతో ధర్మశ్రీ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానికంగా శుక్రవారం చలితో వణికి పోతున్న పలువురికి బ్లాంకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షురాలు ధారావత్ విమల మాట్లాడుతూ రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్రల నుండి వచ్చిన వలస కూలీలు, రోడ్డు పక్కన గుడిసెలు వేసుకుని బ్రతుకుతెరువు కోసం గడ్డపారాలు, కత్తులు, కత్తిపీటలతో పాటు వివిధ సామాగ్రిను తయారు చేసుకుని అమ్ముకుంటూ చలితో వణుకుతూ జీవనం కొనసాగుతున్న వారిని చూసి తన హృదయం చలించిందని, వెంటనే తమ కుమారుడు డాక్టర్ చిరంజీవికి సమాచారం ఇవ్వడంతో స్పందించి సుమారు 30 బెడ్ సీట్లకు పైగా పంపించారని తెలిపారు. ప్రతి ఒక్కరికి సేవా భావం కలిగి ఉండాలని సూచించారు.దుప్పట్లతో పాటు అల్పాహారాన్ని అందజేశారు. దళిత రత్న గుండాల నర్సయ్య మాట్లాడుతూ డాక్టర్ చిరంజీవి ధర్మా శ్రీ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పేదలకు సేవలు అందించడం అభినందనీయమన్నారు. ఈకార్యక్రమంలో ఎల్‌ఐసి డివో డి.శంకర్, కాంగ్రెస్ యువ నేత, ధర్మ శ్రీ చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు విశ్వనాథ్, అంగన్వాడీ టీచర్ లక్ష్మి, ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి లోకేష్ తదితరులు పాల్గొన్నారు.



రోడ్డు భద్రత నిబంధనలపై అవగాహన ర్యాలీ

నవతెలంగాణ-తొర్రూరు

రోడ్డు భద్రత నిబంధనలపై ప్రతీ ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని శ్రీ నలంద ప్రిన్సిపాల్ పాలడుగుల రవీందర్ అన్నారు. శుక్రవారం శ్రీ నలంద పాఠశాల ఆధ్వర్యంలో స్మార్ట్ లివింగ్ ప్రోగ్రాంలో భాగంగా సేఫ్ ఆన్ రోడ్ అవగాహన ర్యాలీని పట్టణ పురవీధుల్లో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాన రహదారిపై ప్రయాణించే వాహనదారులు హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించి వాహనాలను నడపాలన్నారు. హెల్మెట్ లేని వాహనదారులకు విద్యార్థులు పువ్వులు చేతికి అందించి హెల్మెట్ పెట్టుకోవాలని సూచించారు. ప్లకార్డులు చేత భూని నినాదాలు చేస్తూ విద్యార్థులు కూరగాయల మార్కెట్, గాంధీ సెంటర్, బస్టాండ్ సెంటర్ మీదుగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ శ్రీధర్, డైరెక్టర్ శ్రీవిద్య, ఏజీఎం రాంకీ, జెడ్ఎసి మల్లేష్, శ్రీహరి, స్థానిక ఎస్సై రాంజీ నాయక్, అకాడమిక్ డీన్ యాకన్న, ప్రైమరీ కోఆర్డినేటర్ అశ్విని, పుష్ప, శ్వేతారెడ్డి, స్వాతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఘనంగా అయ్యప్ప రెడ్డి జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మండల యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో శుక్రవారం మహబూబాద్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కంకర అయ్యప్ప రెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గొల్లపల్లి మహేందర్ గౌడ్ కేక్ కట్ చేశారు. ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా డీసీసీ వైస్ ప్రెసిడెంట్ అంబటి మహేందర్ రెడ్డి, బండారు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు అయూబ్ ఖాన్, విజేందర్ రెడ్డి, మండల ఓబీసీ సెల్ అధ్యక్షులు చిట్ల సంపత్, మండల ఉపాధ్యక్షులు కళ్లెం శ్రీనివాస్ రెడ్డి, శ్రీహరి పరంకుశం, అమీనాపురం గ్రామ ప్రెసిడెంట్ సామ సుధాకర్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ లింగాల నేతాజీ, ఎస్టీ సెల్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ అజ్మీర రమేష్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు రఫీ, టౌన్ యూత్ ప్రెసిడెంట్ రియాజ్, టౌన్ మైనారిటీ అధ్యక్షులు రషీద్, అల్లం గణేష్, జల్లంపల్లి శ్రీను, ఎలేందర్, ఆగే చిన్న వెంకన్న,మనీ, రామకృష్ణ, దినేష్, రాకేష్, కొనకటి మహేందర్, కొనుకటి మధు అజయ్, కిరణ్, సంపత్ రాజేష్, అంబాల భరత్ ఆంగోత్, బాల తదితరులు పాల్గొన్నారు.



కాంగ్రెస్ అంటేనే ప్రజాపక్షం : కాంగ్రెస్ నాయకులు

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కాంగ్రెస్ అంటేనే ప్రజాపక్షం అని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. మండల కేంద్రంలో గూడూరు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు కత్తి స్వామీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ పీసీసీ మెంబర్ గుగులోతు దశ్రు నాయక్, మైనార్టీ సెల్ స్టేట్ కన్వీనర్ పాష మాట్లాడుతూ ప్రజా ఆశీర్వాదంతో తెలంగాణలోకి అధికారంలో వచ్చిన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ అని, ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలలో మొదటి హామీ ఆరు పతకాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తొలిసంతకం చేశారన్నారు. నూతనంగా గెలుపొంది మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సీతక్క, మానుకోట ఎమ్మెల్యే మురళి నాయక్‌లకు బ్లాక్ కాంగ్రెస్ పార్టీ తరుపున శుభాకాంక్షలు తెలిపారు. కాంగ్రెస్ గెలుపు కోసం పని చేసిన జిల్లా బ్లాక్, మండల, గ్రామ స్థాయి నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోలేపాక నాగరాజు, ఉపాధ్యక్షులు ఇస్లావత్ చందు, మాసాడి శ్రీనివాస్, గందసిరి వెంకన్న మాజీ మండల రైతుసమన్వయ కమిటీ అధ్యక్షుడు దామరకొండ ప్రవీణ్, మండల నాయకులు, ఎస్టీ సెల్ మండలాధ్యక్షులు భూక్యా వెంకన్న, పద్మశాలీ మండలాధ్యక్షులు సామల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

రైతాంగానికి పంట నష్టపరిహారం అందించాలి





- **సీపీఎం, సీపీఐ(ఎంఎల్), ఏఐకేఎంఎస్, వ్యకాసా సంఘాల డిమాండ్**

నవతెలంగాణ-గార్ల

గత మూడు రోజుల నుండి మిచౌంగ్ తుఫాను వర్షాల కారణంగా పంటలు దెబ్బ తిన్న రైతులకు ఎకరానికి యాభై వేల రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కందునూరి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. స్థానిక మంగపతిరావు భవనంలో గడ్డిపాటి రాజారావు అధ్యక్షతన శుక్రవారం జరిగిన సీపీఎం మండల కార్యదర్శి వర్గ సమావేశంలో శ్రీనివాస్ మాట్లాడుతూ గత అయిదు నెలల క్రితం నుండి రైతులు పండించిన వరి, మిర్చి, ప్రత్తి పంటలు చేతికి వచ్చే సమయంలో మిచౌంగ్ తుఫాను కారణంగా పూర్తిగా తడిసి పంటలు దెబ్బ తినడంతో అటూ వేలరూపాయల పెట్టుబడి, ఇటు ఆరు కాలం కష్టపడి పనిచేసిన శ్రమ నీటి పాలైందని ఆవేదన వెలిబుచ్చారు. వెంటనే అధికారులతో క్షేత్రస్థాయిలో పంట నష్టాన్ని అంచనా వేసి నష్టపరిహారం చెల్లించి అన్న దాతలకు ఆదుకోవాలని డిమాండ్ చేశారు. మిచౌంగ్ తుఫానుతో తడిసిన వరి ధాన్యం, మిర్చి, ప్రత్తి పంటలను ప్రభుత్వమే కొనుగోలు చేయాలని కోరారు. రాష్ట్రంలో ప్రజాస్వామ్య ప్రభుత్వం ఏర్పాటు చేయడం అభినందనీయం అని ఇల్లందు ఎమ్మెల్యేగా గెలిచిన కోరం కనకయ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. నూతనంగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేయాలని ఆకాంక్షించారు. ఈ సమావేశంలో జిల్లా నాయకులు భూక్య హరి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు వి.పి.వెంకటేశ్వర్లు,ఎ.సత్యవతి, యం.నాగమణి, ఐ.గోవింద్ తదితరులు ఉన్నారు.

తొర్రూరు : రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా తక్షణమే చేపట్టాలని సీపీఐ (ఎంఎల్)ప్రజాపంథా జిల్లా సహాయ కార్యదర్శి కొత్తపల్లి రవి కోరారు. తొర్రూర్‌లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల హడావిడి ముగిసిందన్నారు. తుఫాను వర్ష బీభత్సంతో రైతులు కంటిపై కునుకు లేకుండా చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.గత మూడు రోజులుగా కురిసిన వర్షాలకు కల్లాల మీద, కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు ధాన్యాన్ని తడవకుండా కాపాడటానికి అనేక కష్టాలు పడుతున్నారని ఆయన అన్నారు. జిల్లా కలెక్టర్ జోక్యం చేసుకొని యుద్ధ ప్రాతిపదికన కల్లాలలో ధాన్యం కొనుగోలు ప్రారంభించాలని ఆయన కోరారు. వర్షానికి తడిసి రంగు మారిన ధాన్యాన్ని, తేమతో ఉన్న ధాన్యాన్ని ఏలాంటి షరతులు లేకుండా కొనుగోలు చేయాలని ఆయన అన్నారు. ఆరుగాలం కష్టపడ్డ రైతు పెరిగిన పంట పెట్టుబడి తోడు వరి కోత మిషన్ల కొరత వారి అధిక దోపిడి వరి రైతులను కృంగదీస్తుందని అన్నారు. తుఫాను ప్రభావంతో తడిసి దెబ్బతిన్న పశుగ్రాసంతో రైతుకు కష్టాలు తప్పడం లేదన్నారు. భారీ వర్షాలతో దెబ్బతిన్న మిర్చి, పత్తి మొక్కజొన్న,కూరగాయల పంటలను వ్యవసాయ శాఖ అధికారుల ద్వారా సర్వే చేయించి రైతుకు నష్టపరిహారం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. అధికారులు స్పందించక పోతే బాధిత రైతాంగంతో ఆందోళన తప్పదని ఆయన హెచ్చరించారు. ప్రభుత్వ మద్దతు ధర కంటే ప్రైవేట్‌లో ధరలు అధికంగా ఉన్నాయని అన్నారు. దీనితో రైతులు ప్రైవేట్ వ్యాపారస్తుల వద్దకు వెళ్లి మోసపోతున్నారని, ప్రభుత్వ మద్దతు ధర కల్పించి రైతుల వద్ద ధాన్యం కొనుగోలు చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎంఎల్) ప్రజా పంథా తొర్రూర్ డివిజన్ కార్యదర్శి ముంజంపల్లి వీరన్న, ఐఎఫ్టీయూ నాయకులు ఎండి షరీఫ్, శ్రీరాం పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

బయ్యారం : అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం నష్టపరిహారం అందజేసి ఆదుకోవాలని అఖిల భారత రైతు కూలీ సంఘం రాష్ట్ర కోశాధికారి నందగిరి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలో అఖిల భారత రైతు కూలీ సంఘం ప్రతినిధి బృందం పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధిక వర్షాల వలన వేసిన పంటలు ఊటబట్టి పోయాయని, రెండోసారి వేసిన పత్తి, మొక్కజొన్న పూత కాత దశలో వర్షాలు లేక వర్షాధారం మీద ఆధారపడిన పంటలు పూర్తిగా దెబ్బతినిపోయాయని, రైతులకు తీవ్ర నష్టాన్ని కలిగించిందని అన్నారు. కొన్ని పంటలు పూర్తిగా దిగుబడి తగ్గిపోయి పెట్టుబడులు కూడా రాని స్థితి ఏర్పడిందని, మిర్చి తోటలకు వేరు కుళ్ళు, గుబ్బ, తెగుళ్లతో కొన్ని తోటలు పూర్తిగా దెబ్బతిని పోయాయని, రైతులు శ్రమచేసి పెట్టుబడులు పెట్టి పంటలుపండుతాయని ఆశించిన రైతులకు నిరాశ మిగిల్చిందని పెట్టుబడులకు తెచ్చిన అప్పులు తీర్చేది ఎట్లాగని మా బ్రతుకు దెరువు ప్రశ్నార్థకంగా మారిందని ఆవేదన చెందుతున్న రైతుల పంటలను నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ ప్రభుత్వం అయినా రైతుల కష్టాలను, కన్నీళ్లను అర్థం చేసుకొని నష్టపోయిన పంటలను సమగ్ర సర్వే నిర్వహించి, రైతాంగానికి తక్షణమే పంటల బీమా పథకాన్ని అమలు చేస్తూ, మొక్కజొన్నకు ఎకరానికి 30 వేలు, పత్తికి ఎకరానికి 30 వేలు, మిర్చికి ఎకరానికి లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలన్నారు. గత మూడు రోజులుగా కురుస్తున్న నిశాంత్ తుఫాను వల్ల నష్టపోయిన వరి పంటలకు ఎకరానికి 50 వేల రూపాయలు నష్టపరిహారం అందించాలని, పంట రుణాల్ని మొత్తాన్ని మాఫీ చేయాలని రైతాంగానికి ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల రైతాంగ సమస్యలు పరిష్కరించేంత వరకు రైతాంగం మిలిటెంట్ పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపు నిచ్చారు. ఈ బృందంలో సంఘం మండల ప్రధాన కార్యదర్శి తోకల వెంకన్న, అధ్యక్షులు పూనేమ్ బిక్షమన్న, చింత వెంకన్న, రామ చంద్రుల మురళి,బానోతు హెూలీ, అవురే నారాయణ, చందు వీరన్న, పులియా తదితరులు పాల్గొన్నారు.

గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురిసిన అకాల వర్షాల వలన పంటలు మునిగిపోయాయని, రైతాంగం తీవ్ర ఆవేదనలో ఉన్నారని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు బెల్లం ఆనందరావు అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని కొత్తపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం పాలకులు వెంటనే పంట నష్ట సర్వేలను చేపట్టాలని డిమాండ్ చేశారు. మూడు రోజులుగా కురిసిన వర్షాలకు మిర్చి, వరి, పత్తి నీట మునిగిపోయి నేలమట్టమయ్యాయని అన్నారు.

మిర్చి రైతులకు ఎకరానికి లక్ష రూపాయలు, వరి రైతులకు ఎకరానికి 50,000, పత్తి రైతులకు ఎకరానికి 30000 చొప్పున నష్టపరిహారాన్ని అందించాలని డిమాండ్ చేశారు. వెంటనే అధికారులు అప్రమత్తమై సర్వేలు నిర్వహించి పంట నష్టాన్ని అంచనా వేసి పంట నష్టపరిహారాన్ని అందించి రైతాంగాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో నాయకులు కదారి విజయ, మంద దేవదానం, ఎర్రి బిక్షం, పప్పు వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.





ప్రారంభానికి నోచుకోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం

- **వాస్తు దోషమని వదిలేశారా..?**

నవతెలంగాణ-మరిపెడ

మహబూబాబాద్ జిల్లా మరిపెడ పట్టణ కేంద్రంలోని డోర్నకల్ నియోజకవర్గ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం భవనం పూర్తి చేసుకొని 3 సంవత్సరాలు అవుతున్నప్పటికీ భవనం ప్రారంభానికి నోచుకోక పడబడిపోయింది. వాస్తవానికి ఈ క్యాంప్ కార్యాలయ భవనం స్థానిక సబ్ స్టేషన్ ఏరియాలో నిర్మించాల్సి ఉండగా, దీనికి కేటాయించిన స్థలం అప్పటికే ఒక వ్యక్తి పేరుతో పట్టా ఉన్నట్టు సమాచారం. అక్కడి నుండి వరంగల్ రోడ్డులో ప్రభుత్వ స్థలంలో 600 గజాలు భూమిని కేటాయించారు. గత ఎన్నికల కంటే ముందే పనులు ప్రారంభమై 2020 లో భవనం పూర్తి చేసుకుంది. సకల సౌకర్యాలతో నిర్మితమైన క్యాంపు కార్యాలయం ప్రారంభానికి నోచుకోకపోవడంలో ఆంతర్యం ఏమిటని పలువురు ప్రశ్నిస్తున్నారు. కోట్లు ఖర్చుపెట్టి నిర్మించిన ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ముండ్ల కంచెలతో పాడుబడిపోయి ఉండడం అధికారుల నిర్లక్షానికి కారణం అంటున్నారు. ఇదిలా ఉండగా ఆఫీస్ వెనక ఎస్సారెస్పీ కెనాల్ కాలువ ఉండడంతో వాస్తు దోషం ఉందని పలువురు పుకార్లు పుట్టించినట్లు తెలుస్తుంది. నూతన ఎమ్మెల్యేగా గెలిచిన డాక్టర్ జాటోతు రామచంద్రనాయక్ క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించి పరిపాలన వ్యవస్థను ప్రారంభించాలని పలువురు నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు.



బాలికల హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



- **జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ**

నవతెలంగాణ-చిన్నగూడూరు

బాలికలకున్న హక్కులను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత జెండర్ స్పెషలిస్ట్ నలమాస అరుణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బేటి బచావో బేటి పడావో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలికలకు రక్షణ కరువైందని వారి పట్ల లింగ వివక్షత చూపుతున్నారని అన్నారు. అబ్బాయిలతో సమానంగా అమ్మాయిలను చూడాలని తెలిపారు. బాలికలు మంచి పోషకాహారం తీసుకొని భవిష్యత్తులో గొప్పగా ఎదగాలని సూచించారు. బాల్య వివాహాలు, పిల్లల అక్రమ రవాణా అవగాహన కల్పించారు. ఆపద సమయంలో హెల్ప్ లైన్ నెంబర్ 1098, 181, 100, 1930 సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓ లలిత, ఉపాధ్యాయునులు, ఐసీడీఎస్ సూపర్వైజర్ కవిత, సాధికారత కేంద్రం స్టాఫ్ సంధ్యారాణి, రాకేష్‌లు తదితరులు పాల్గొన్నారు.



దివ్యాంగులకు ఆటల పోటీలు

- **జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి**

నవతెలంగాణ-మహబూబాబాద్

అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం పురస్కరించుకొని దివ్యాంగులకు ఈ నెల 12న యన్‌టిఆర్ స్టేడియం, మహబూబాబాద్ నందు దివ్యాంగులకు ఆటల పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి ఆర్.వరలక్ష్మి ఒక ప్రకటనలో తెలిపారు. జూనియర్ విభాగం వయస్సు 10-16 సంవత్సరాలు, సీనియర్ విభాగంలో 17-35 సంవత్సరాల వారికి రన్నింగ్, షాట్పుట్, చెస్, జావిలింగ్ త్రో పోటీలు బాల బాలికలకు విడివిడిగా ఆటల పోటీలు నిర్వహించబడునని పేర్కొన్నారు. ఇతర వివరముల కొరకు 9642174243 సంప్రదించాలని ఆమె పేర్కొన్నారు.

తాగి వాహనాలు నడుపితే జైలుకే : ఎస్సై గట్ల సుధాకర్

నవతెలంగాణ-టేకుమట్ల



మద్యం తాగి వాహనాలు నడిపితే జైలుకు వెళ్లడం తప్పదని స్థానిక ఎస్సై గట్ల సుధాకర్ అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వాహ నాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనదారులకు బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించారు. కాగితాలు సక్రమంగా లేని వాహనదారులకు జరి మానా విధించారు. వాహనదారులు తప్పనిసరిగా వాహనానికి సంబంధించిన కాగితాలు కలిగి ఉండాలని, ద్విచక్ర వాహనదారులు హెల్మెట్ ధరించాలని సూచించారు. ప్రయాణ సమయాలలో మద్యం సేవించొద్దని ఉజ్వలమైన భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని వివరించారు. ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

అంబట్‌పల్లిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని అంబట పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, హెల్త్ వెల్నెస్ సెంటర్ ఆధ్వ ర్యంలో అంబట్‌పల్లిలో శుక్ర వారం డ్రై డే కార్య క్రమం నిర్వ హించారు. భుపాలపల్లి జిల్లా వైద్య అధికారి, డాక్టర్ సిహెచ్ మధుసూధన్, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఉమాదేవి ఆదేశాల మేరకు జిల్లా ఎపిడమిక్ టీం సంబంధిత కార్యక్రమంను పరి శీలించారు. పారిశుధ్యం లోపిస్తే దోమలు వృద్ధి చెంది మలేరియా, డెంగ్యూ లాంటి జ్వరాలు ప్రబలుతాయని, పరిశుభ్రత పాటించాలని గ్రామస్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.

పల్లె పోరుకు కసరత్తు....

- ఫిబ్రవరి 1తో ముగియనున్న జీపీల గడువు
- పెండింగ్ బిల్లులపై సర్పంచ్‌ల ఆందోళన
- మండలంలో 15 సర్పంచ్‌లు, 128 వార్డులు, 7ఎంపీటీసీలు

నవతెలంగాణ-మల్హర్‌రావు

గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహణకు పంచాయతీ రాజ్‌శాఖ ముందస్తు కసరత్తు ప్రారంభించింది. సర్పంచ్‌ల పదవీకాలం మరో 54 రోజుల్లో ముగుస్తుండడంతో పాత సర్పంచ్‌లు కొందరికి రావాల్సిన బిల్లులపై ఆందోళన చెం దుతున్నారు. అధికారయంత్రాగం మాత్రం ఎన్నికల నిర్వ హణకు ఇప్పటికే ఏర్పాట్లు చేస్తోంది. ఇందులో భాగంగా ఆయా గ్రామపంచాయతీల ఎన్నికలను నిర్వహించేందుకు అ వసరమైన రిటర్నింగ్ అధికారులను గుర్తించాలని ఆదేశిం చింది. ప్రిసైండింగ్ అధికారులు, సహాయ ప్రిసైండింగ్ అధి కారులు ఇతర పోలింగ్ సిబ్బంది వివరాలను సేకరించాలని ఆదేశించింది. ఈ వివరాలను ఆన్లైన్‌లో పొందపర్చాలని పేర్కొంది.

వచ్చే ఏడాది 2024 ఫిబ్రవరి ఒకటితో సర్పంచ్ ల పదవీకాలం ముగియనుంది. ఆర్టికల్2,(3) (4) ప్రకారం గ్రామపంచాయతీల పదవీకాలం ఐదేళ్లు పంచాయతీరాజ్ యాక్టు 14(2) ప్రకారం గ్రామపంచాయతీల పదవి కాలం ముగియడానికి మూడు నెలలు ముందుగానే ఎన్నికలు నిర్వ హించాలి. ఈ మేరకు ఎన్నికల సంఘం రాష్ట్ర ప్రభుత్వానికి ముందస్తుగా సమాచారం ఇస్తుంది.ఇలాగే తగిన ఏర్పాట్లు చేసుకోవాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేస్తోంది.ఆ మేరకు రిజర్వేషన్లకు సంబంధించి గ్రామ కార్యదర్శులు ఎన్నికల అధికారులకు నివేదికలు పంపాల్సి ఉంటుంది. వాటిని క్రోడీకరించిన తరువాత రిజర్వేషన్లతో సహా ఎన్నికల తేదీలు ప్రకటిస్తారు.

మల్హర్‌లో పెరిగిన ఓట్లు...725

మండలంలో మొత్తం 21,893 ఓట్లు ఉక్కడగా ఇటీవల కొత్తగా 725 ఓట్లు పెరిగాయి..మరిన్ని పెరగను న్నాయి. మండలంలో మొత్తం 15 గ్రామపంచాయతీలు ఉన్నాయి. ఏడు ఎంపిటీలు,మొత్తం వార్డులు 128 ఉన్నాయి. తాజాగా ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాల మేరకు 200 మంది ఓటర్ల వరకు ప్రతి పోలింగ్ బూత్ కు ఒక ప్రిసైండింగ్ అధికారి, ఒక పోలింగ్ అధికారి ఉండాలి. 201 నుంచి 400 వరకు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైండింగ్ అధికారి, ఇద్దరు పోలింగ్ అధికారులు ఉండాలి.401 నుంచి 650 వరకు ఓటర్లు ఉంటే ఒక ప్రిసైండింగ్ అధికారి, ముగ్గురు పోలింగ్ అధికారులు ఉండాలి. 650 ఓట్లు దాటితే అధికారులు అదనంగా పోలింగ్ బూత్ ఏర్పాటు చేయనున్నారు.

గ్రామాల్లో సర్పంచ్ ఎన్నికల సందడి ?

తెలంగాణ రాష్ట్రంలో ఇటీవల హోరాహోరీగా సాగిన అసెంబ్లీ ఎన్నికల పండుగ ముగిసింది. ఇప్పుడు మరో ఎన్నికల పండుగకు ముహూర్తం ఖరారైంది.అసెంబ్లీ ఎన్నికల్లో మంథని నియోజకవర్గం నుంచి ప్రధాన పార్టీలు పోటీపడగా కాంగ్రెస్ అభ్యర్థి దుద్దిళ్ల శ్రీదర్ బాబు అత్యధిక మెజార్టీతో గెలుపొంది, రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రిగా ఇటీవల బాధ్యతలు చేపట్టారు. ఈ క్రమంలో బీఆర్ఎస్, బీజేపీ, బీఎస్పీకి ఓటమికి గురై షాక్ కు గురైయ్యాయి. ఓటమి షాక్ నుంచి తెరుకోకముందే సర్పంచ్ ఎన్నికల నగారా మొగ



నుంది. సర్పంచ్ గిరి కోసం యువత గ్రామాల్లో ఆసక్తి చూపు తున్నట్టుగా తెలుస్తోంది. మండలంలో మొత్తం 15 గ్రామ పంచాయితీలు ఉన్నాయి. ఇందులో 15 మంది సర్పంచ్ లు, 128 వార్డులు,ఏడూ ఎంపిటిసిలు,ఒక జెడ్పిటిసి ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ఎన్నికల రెండవ పరీక్ష మొదలు కానుంది.సర్పంచ్ ఎన్నికలను ఎలా ఎదుర్కొం టారోనని ఇప్పటికే గ్రామాల్లో చర్చలు మొదలైయ్యాయి. 2019 స్థానిక ఎన్నికల్లో సర్పంచ్‌లు బీఆర్ఎస్‌కు చెందిన వారే ఎక్కువగా ఉన్నారు.ఎంపిటిసి సభ్యులు మాత్రం కాం గ్రెస్ పార్టీకి చెందిన వారు ఎక్కువగా ఎన్నికయ్యారు. అయితే వీరి పదవీకాలం వచ్చే ఏడాది జనవరి 31 వరకు ముగి యనుండడంతో ఈసారి ఎక్కువగా స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎక్కువగా యువత బరిలో ఉండడానికి ఆసక్తి కనబరుస్తు సమాయత్తం అవుతున్నారు.ఈ ఎన్నికల్లో ఎక్కువగా యువత సర్పంచ్ అభ్యర్థి పోటీలోకి ముందుకు వస్తే మండలంలో ఎన్నికలు ఆసక్తికరంగా మారనున్నాయి.

గిరిజన సంక్షేమశాఖ మంత్రి సీతక్కను కలిసిన ములుగు ఉద్యోగ ఉపాధ్యాయుల జేఏసి

నవతెలంగాణ - ములుగు



గిరిజనశాఖ మంత్రి డాక్టర్ దనసరి అనసూయ (సీతక్క)ను హైదరాబాద్ లోని ఓల్డ్ ఎమ్మెల్యే క్వార్టర్స్‌లో ఉపాధ్యాయ సంఘాల జేఏసీ ములుగు నాయకులు శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలి పారు. ప్రస్తుత ప్రభుత్వంలో వచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని అభివృద్ధి చెందుతున్న ములుగు ఏజెన్సీ ప్రాంతాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని కోరారు. ఇందుకు ములుగు జిల్లా వివిధ శాఖల ఉద్యోగ ఉపాధ్యాయులు అందరూ సహకారాన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల జేఏసీ కన్వీనర్ మడుగురి నాగేశ్వరరావు, జాయింట్ కన్వీనర్ ఏళ్ళ మధు సూదన్(ఎస్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి), కో కన్వీనర్‌లు అన్నవరం రవికాంత్(సిపిఎస్ ఉద్యోగ సంఘం జిల్లా అధ్యక్షులు), గుల్ల గట్టు సంజీవ(టిఇఎ జిల్లా అధ్యక్షులు), హట్కర్ సమ్మయ్య(టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు), జనగాం బాబురావు(ఎస్సిఎస్టియు ఎస్టిఎస్ జిల్లా అధ్యక్షులు), మంకిడి రవి(ఏఈ డబ్ల్యూసీఏ జిల్లా అధ్యక్షులు), బర్మావత్ శ్రీను (పంచాయితీ రాజ్ ఉద్యోగుల సంఘం నాయకులు) తదితరులు పాల్గొన్నారు.

మంత్రి సీతక్కను కలిసిన ఉమేష్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన ధనసరి అనసూయ (సీతక్క)ను.. యువజన కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి బండం ఉమేష్ రెడ్డి మర్యా దపూర్వకంగా కలిశారు. శుక్రవారం హైదరాబాదులోని సెక్రటేరియట్లో సీతక్క కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. రాబోయే రోజుల్లో మరిన్ని ఉన్న తమైన పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పలువురు యువజన కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును కలిసిన కాంగ్రెస్ పార్టీ బెగ్లూర్ నాయకులు

నవతెలంగాణ-మహదేవపూర్



హైదారాబాద్‌లో ఆర్థికశాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబును టూరిజం ప్లాజా హొటల్‌లో శుక్రబారం బెగ్లూర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కలిసి సన్మానం చేశారు. కటకంఅశోక్, మొండి శివరాజ్, రాజేష్, మల్ల గౌడ్ స్థానిక నాయకులు ఉన్నారు.

మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్‌బాబుకు శుభాకాంక్షలు

నవతెలంగాణ-మహదేవపూర్



మంథని ఎమ్మెల్యేగా ఐదవ సారి గెలిచి రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన డి శ్రీధర్ బాబును శుక్రవారం ఎనకపల్లి మాజీ సర్పంచ్ లచ్చయ్య యాదవ్ హైదరాబాద్‌లో కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎనక పెల్లి గ్రామ నాయకులు, మండలసోషల్ మీడియా ఇన్‌చార్జి నవీన్ కుమార్, తదితరులు ఉన్నారు.

ఎమ్మెల్యేని కలిసిన బుద్ధారం పాలకవర్గం

నవతెలంగాణ-గణపురం



నూతనంగా గెలిచిన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్య నారాయణరావును శుక్రవారం ఆయన నివాసంలో సర్పంచ్ గండ్ర ఆగంరావు ఆధ్వర్యంలో బుద్ధారం గ్రామ పాలకవర్గం మర్యాదపూర్వకంగా కలిసింది. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రవీందర్, వార్డు సభ్యులు కొవ్వూరు భద్రయ్య, మాల భద్రయ్య, కిరణ్, అయిలు స్వామి, సురేష్, గ్రామ కార్యదర్శి ముక్కెర హేమంత్, తదితరులు పాల్గొన్నారు.

ఆలయ కల్యాణ మహోత్సవ ఆహ్వాన పత్రిక పంపిణీ

నవతెలంగాణ-గణపురం



మండల కేంద్రంలోని శ్రీ నాగలింగేశ్వరస్వామి రెడ్డి గుడి దేవాలయం లో జరిగే కళ్యాణ మహోత్సవానికి రావాలని శుక్రవారం ఆహ్వాన పత్రికలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. కార్తీక మాసం చివరి సోమవారం సందర్భంగా 11న సాయంత్రం 7 గంటలకు స్వామివారి కల్యాణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కల్యాణం అనంతరం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. స్వామివారి కళ్యాణం సుపత్రికలు ప్రజా ప్రతినిధులు నాయకులు గ్రామస్తులకు పంపిణీ చేశారు.

10న ఇంర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే

భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సభావాట్ నాగరాజు

నవతెలంగాణ-మల్హర్‌రావు

నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్ హెచ్ ఆర్సీ) జాతీయ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్, తెలంగాణ రాష్ట్ర చైర్మన్ శ్రీనివాసరావు,ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షుడు బుర్ర రమేష్ గౌడ్ ఆదేశాల మేరకు ఈనెల10న ఇంటర్నేషనల్ హ్యూమన్ రైట్స్ డే కార్యక్రమాన్ని భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కామ్రేడ్ కొమురయ్య భవన్‌లో నిర్వహిస్తున్నామని, జిల్లా కార్యవర్గంతోపాటు జిల్లాలోని అన్ని మండలాల అధ్యక్ష,కార్యదర్సులు,కార్యవర్గ సభ్యులు అత్యధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని జాతీయ మానవ హక్కుల మండలి భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు సభావాట్ నాగరాజు శుక్రవారం ప్రకటనలో కోరారు. కుల, మత, భాష, ప్రాంతాలు, బేధాలు లేకుండా, సేచ్ఛ,సోదరాభావం, మానవత్వం ధ్యేయంగా, రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ రాసిన రాజ్యాంగం అనుసరించి నిరంతరం ఎన్‌హెచ్‌ఆర్సీ పేద లకు న్యాయం జరిగేలా పోరాటం చేస్తోందన్నారు.



ప్రభుత్వ వైద్యం పట్ల నమ్మకం కలిగించాలి

- డిస్ట్రిక్ట్ క్వాలిటీ మేనేజర్ భాను

నవతెలంగాణ-టేకుమట్ల

ప్రభుత్వ దావకానలకు వైద్యం కొరకు వచ్చే రోగులకు ప్రభుత్వం అందించే వైద్యం పట్ల నమ్మకం కలిగించాలని డిస్టిక్ క్వాలిటీ మేనేజర్ భాను అన్నారు. శుక్రవారం మండలంలోని వెలిశాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్స్ టీం తనిఖీ చేశారు. ఆస్పత్రిలోని పలు రిజిస్టర్లను పరిశీలించారు. అనంతరం ఆస్పత్రి సిబ్బంది, ఏఎన్ఎం, ఆశా కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల బాధ్యతతో వ్యవహరించాలని, నాణ్యమైన వైద్యాన్ని అందించాలని, సీజనల్ వ్యాధుల పట్ల అవగాహన కల్పిస్తూ, తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరించాలని అన్నారు. సిబ్బందికి నాణ్యత ప్రమాణాల గురించి, పాటించాల్సిన నియమాలపై శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ ఆశాజ్యోతి, ఎన్సిడి కోఆర్డినేటర్ భాష్యా నాయక్, డిస్టిక్ డాటా మేనేజర్ మధుబాబు, ఎమ్మెల్‌హెచ్‌పి డాక్టర్స్ ప్రియాంక, ఆస్మా ఫాతిమా, మధురిమ, హెచ్‌ఈఓ జమాలుద్దీన్, హెల్త్ అసిస్టెంట్ కృష్ణారెడ్డి, ఫార్మసిస్ట్ విద్యాసాగర్, ఎల్టి బుచ్చిబాబు, ఏఎస్‌ఎంలు, ఆశా కార్యకర్తలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండల కేంద్రమైన తాడిచెర్లలోని కేడీసీసీ బ్యాంక్ ఆధ్వర్యంలో శుక్రవారం ఆర్థిక, అక్షరాస్యతపై బ్యాంకు అధికారులు ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మేనేజర్ వెంకట్రాజం మాట్లాడారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రం డిసెంబర్‌లో ప్రారంభమై భూపాలపల్లి, కాటారం, మల్హర్ మండలాల్లో బ్యాంకు అవగాహన సదస్సులు చేపట్టి ప్రజల్లో అవగాహనను పెంపొందిస్తున్నట్టు తెలిపారు. డిజిటల్ బ్యాంకింగ్ ఆన్లైన్ మోసాలు, చిన్న చిన్న పొదుపుతో ఎలా కుటుంబాన్ని మెరుగుపరచుకోవచ్చనేదానిపై వివరించారు. పీఎంఎస్బీవై, పీఎంజేజేబివై, ఏపివై, ఏస్ఎస్‌వై పట్ల పూర్తి అవగాహన కల్పించారు. ఆర్థిక అక్షరాస్యత కేంద్రంలో పనిచేస్తున్న జిల్లా కోఆర్డినేటర్ సురేష్ కౌన్సిలర్ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామాల్లో ఏ విధంగా సహాయం అందించాలని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్తయ్య, ఎంపీటీసీ రావుల కల్పన మొగిలి, పంచాయతీ కార్యదర్శి, ఎమ్మెస్ ప్రెసిడెంట్ మినా, వీఓఏలు పాల్గొన్నారు.



కొనుగోలు కేంద్రాల పరిశీలన

నవతెలంగాణ- మంగపేట

సహకార వ్యవసాయ సంగం మరియు సెర్ఫ్‌ల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను శుక్రవారం అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ డి వేణు గోపాల్ పరిశీలించారు. శుక్రవారం మండలానికి వచ్చిన ఆయన మండలంలోని బోరు నర్సాపురం, వాడగూడెం, రాజుపేట గ్రామాలలో పర్యటించి కొనుగోలు కేంద్రాల నిర్వహణ తీరుతెన్నులు తెలుసుకున్నారు. అనంతరం బండారు గూడెం చేరుకుని అక్కడ కొత్తగా ఏర్పాటు చేసిన పిసిసి కొనుగోలు కేంద్రంను ప్రారంభించారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ వర్షాల వల్ల కొనుగోలు కేంద్రాల్లో ఉన్న ధాన్యం తడవకుండా టార్పాలిన్ కవర్లు అందుబాటులో ఉండే విధంగా పిసిసి సెంటర్ నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వేణు గోపాల్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిలా పౌర సరఫరాల అధికారి అరవింద్ రెడ్డి, డి.ఎం.రాములు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలపై పరిశీలన కరువు : ఎస్ఎఫ్ఐ

నవతెలంగాణ-మంగపేట



మండలంలోని ప్రభుత్వ పాఠశాలల పని తీరుపై సంబంధిత అధికారుల పరిశీలన పర్యవేక్షణ కరువైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యుడు కోయిల బాలు అన్నారు. ఎస్ఎఫ్ఐ ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని రాజుపేట కాంప్లెక్స్ పరిధిలోని చింతకుంట ఎంపీపీ ఎస్, రాజుపేట జడ్పిహెచ్ఎస్ పాఠశాలలను సంద ర్శించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కోయిల రాంబాబు మాట్లాడారు. చింతకుంట పాఠశాలకు ఉపాధ్యాయులు రాక రెండు నెలలు అవుతున్నట్లు తమ పరిశీలనలో వెల్ల డైందన్నారు. పాఠశాల ఉపాధ్యాయుల తీరుపై సంబంధిత అధికారులను ప్రశ్నిస్తే ఎటువంటి స్పందన లేదన్నారు. పాఠశాలలో ఉన్న 12 మంది విద్యార్థులు ఉదయం టిఫిన్, మధ్యాహ్నం భోజనం లేదని వారికి ప్రభుత్వం నుండి వచ్చే పుస్తకాలను గాని యూనిఫామ్ కానీ ప్రధానోపాధ్యాయులు పం చనట్లు విద్యార్థులు వారికి తెలిపినట్లు వెల్లడిం చారు. చింతకుంట పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు అక్రమ డిప్యుటేషన్‌పై వెళుతు ఇక్కడి విద్యా ర్థులకు రెండు నెలల నుండి పాఠాలు నేర్పించ కుండా తీవ్ర అన్యాయం చేస్తుందని మండి పడ్డారు. జెడ్పీహెచ్ఎస్ రాజపేట పాఠశాలను సందర్శించగా ప్రధానోపాధ్యాయుడు పాఠశాలలో లేరని. పాఠశాల ఉపాధ్యాయులు సమయపాలన పాటించకుండా ఇష్టం వచ్చినట్లు బయటికి వెళ్తున్నారని అన్నారు. మండలంలో విద్య వ్యవస్థపై. ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం వల్లే ఉపాధ్యాయులు విధుల పట్ల నిర్లక్ష్యంగా వయవహరిస్తున్నారని ఈ విషయంలో డీఈఓ స్పందించి పాఠశాలలు సక్ర మంగా నడిచేలా చర్యలు తీసుకోవాలని బాలు డిమాండ్ చేశారు. లేదంటే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడుతామని హెచ్చరిం చారు. ఈ కార్యక్రమంలో మంగపేట మండల ఎస్ఎఫ్ఐ నాయకులు సిద్ధు,మురళి, మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.



సీతక్క గెలుపు పట్ల శివసత్తుల హర్షం

నవతెలంగాణ-మంగపేట

సీతక్క ములుగు నియోజకవర్గ ఎమ్మెల్యేగా గెలుపొందడంతో పాటు మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టడం పట్ల శివసత్తులు హర్షం వ్యక్తం చేశారు. సీతక్క క్షేమాన్ని అభివద్ధిని కోరుతూ శుక్రవారం శివ సత్తుల మండల శాఖ అధ్యక్షుడు మానుపెల్లి వేణు ఆధ్వర్యంలో శివసత్తులు సంప్రదాయ వస్త్రధారణ చేసి మండలంలోని బోరునర్సాపురం గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేణు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండలానికి వచ్చిన సీతక్కకు శివసత్తులు ఇచ్చిన దీవెనలు ఫలించి విజయం దక్కిందన్నారు. శివసత్తులకు గుర్తింపునివ్వడంతో పాటు ధూప దీప నైవేద్య పథకం అమలు చేయాలని ప్రచార సమయంలో సీతక్కను కోరగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత తప్పక అమలు చేస్తామని హామీ ఇచ్చిందని ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలో ఉన్నం దున శివసత్తులకు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్ర మంలో శివసత్తుల మండలశాఖ నాయకులు కుంచం శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి పల్లపు హరీష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షురాలు జోగిని భవాని మాత, అయిలపొంగు, కుమారి మాత, దశాలమ్మ, సాగరిక, లత, ధనలక్ష్మి, భాగ్యలక్ష్మి, సామ్రాజ్యం, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల ఆధ్వర్యంలో వాహన తనిఖీలు

నవతెలంగాణ-మహదేవపూర్



మహాదేవపూర్ మండలం మావోయిస్టుల వారోత్సవాల సందర్భంగా బొమ్మాపూర్ క్రాస్ రోడ్ వద్ద శుక్రవారం మహదేవ్ పూర్ ఎస్సై భవానీ సేన్ సిబ్బందితో కలిసి వాహనాల తనిఖీ చేపట్టారు. అనుమానితులను ప్రశ్నించి వదిలిపెట్టారు. సరైన ధ్రువీకరణ పత్రాలు లేని వాహనదారులకు జరిమానా విధించారు. ఆయన వెంట సివిల్ పోలీసులు, తదితరులు ఉన్నారు.



చట్టం ముందు అందరూ సమానులే

- జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జి టి మాధవి

నవతెలంగాణ-గోవిందరావుపేట

చట్టం ముందు అందరూ సమానులేనని సీనియర్ సివిల్ జడ్జి, జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి టి మాధవి అన్నారు. శుక్రవారం చల్వాయి లోని తెలంగాణ ప్రభుత్వం మోడల్ స్కూల్‌లో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవంలో భాగంగా న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. టి. మాధవి పాల్గొని మాట్లాడారు. మానవ హక్కుల పరిరక్షణ, హక్కుల అణచివేత లేని సమాజ నిర్మాణం కోసం నిరంతరం సాగాల్సిన కృషికి గుర్తుగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 10న అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. జీవించే హక్కు, స్వేచ్ఛ హక్కు స్వీయ భద్రత హక్కు, భావ ప్రకటన హక్కులు అందరికి ఉంటాయని చట్టం ముందు అందరూ సమానులేనని తెలిపారు. ఈ సందర్భంగా మానవ అక్రమ రవాణా, న్యాయ సేవ అధికార సంస్థ చట్టం, గుడ్ టచ్ బ్యాడ్ టచ్ గురించి విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ మెంబర్ మేకల మహేందర్, ములుగు లీగల్ ఆఫీసర్ డి.సంజీవ, ప్రిన్సిపాల్ ఎండి నిజాముద్దీన్, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

అందుబాటులో 108 వాహనాలు

నవతెలంగాణ-మహాదేవపూర్



మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కాళేశ్వరంలో మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుస్మిత ఆధ్వర్యంలో శుక్రవారం నియోనే టల్ బేబీ ఆరోగ్య అవసరాలకు అత్యాఆధునిక వైద్య సదుపాయాలు కలిగిన 108 వాహనాలు అందుబాటులోకి తెచ్చారు. డిస్ట్రిక్ట్ 108 కోర్డినేటట్ నరేష్ మాట్లాడుతూ.. జిల్లాలో వాహనాలను ప్రభుత్వం అందుబాటులో ఉంచిందని తెలిపారు. నియోనేటల్ బేబీ శ్వాస సంబంధిత అనారోగ్య సమస్యలకు మెరుగైన వైద్య అందించేందుకు 108 వాహనం జిల్లా నుండి హైద్రాబాద్ వరకు ఉపయోగించుకోవచ్చని అన్నారు. మెటర్నరీ నియోనేటల్ డెత్ పిల్లలను పట్టణ నుండి ఇంటికి చేర్చేందుకు వాహనాలను ఉపయోగించు కోవాలని తెలిపారు.

సింగరేణి ఎన్నికల్లో ఏఐటీయూసీకి పట్టం కట్టాలి

- బ్రాంచ్ కార్యదర్శి మోట పలుకుల రమేష్

నవతెలంగాణ -కోల్‌బెల్ట్

ఈనెల 27న జరిగే సింగరేణి ఎన్నికల్లోసింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ)ని అధిక మెజా రిటీతో గెలిపించి పట్టం కట్టాలని ఆ సంఘం భూపాలపల్లి బ్రాంచ్ కార్యదర్శిమోటపలుకుల రమేష్ అన్నారు. భూ పాలపల్లి ఏరియాలోనికేటీకే-1 గని ఫిట్ సెక్రటరీ శ్రీనివాస్ అధ్యక్షతన జరిగినగేట్ మీటింగ్‌కు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. గతంలో ఎన్నుకున్న గుర్తిం పు సంఘం అయిన టీబీజీకేఎస్ గుర్తింపు సంఘంగా కార్మి కుల సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫల మైందని విమర్శించారు. టీబీజీకేస్ గుర్తింపు సంఘం గా ఉన్న కాలంలో కార్మికులకు సంబంధించిన స్ట్రక్చర్ మీటిం గ్స్, సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించకపోవడం వారి అలస త్వానికి కారణమన్నారు. కార్మికుల పక్షాన నిలబడి ప్రశ్నించే ఏకైక సంఘం ఏఐటీయూసీ అని అన్నారు. ఏ రాజకీయ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు దానికి సంబంధించిన యూ నియన్ గుర్తింపు సంఘంగా ఉంటే కార్మికులకు సమస్యల పట్ల అడిగే శక్తి ఉండదని తెలిపారు. ప్రభుత్వం నుండి సింగరేణి యాజమాన్యానికి బకాయి పడ్డ 29 వేల కోట్ల రూపాయలు రావాలంటే అది కేవలం ఏఐటీయూసీ వల్ల మాత్రమే సాధ్యమవుతుందని అన్నారు. సింగరేణి మనుగడ కొనసాగించాలంటే కొత్త గనులు రావాలని, సింగరేణిలో రాజకీయ జోక్యం పోవాలన్నారు. కార్మికుల హక్కులు సాధిం చడంలో ఏఐటీయూసీ ముందుంటుందని అన్నారు. సింగరేణి పదికాలాలపాటు కొనసాగాలంటే కొత్తగనులు రావాలని, లేనిపక్షంలో సింగరేణి మనుగడ ప్రశ్నార్ధకంగా మారుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటీకరణను నిలువరించకపోతే కార్మికుల బ్రతుకులు అగమ్య గోచరమవుతాయని, పోరాటాల సంఘమైన ఏఐటియుసి ని గెలిపిస్తే సింగరేణి ప్రైవేటీకరణ అడ్డుకొని తీరుతామని రమేష్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాతంగి రామ్ చందర్, గంగవరపు శ్రీనివాస్, విజేందర్, నూకల చంద్రమౌళి, తోట రామ్ చందర్, రవికుమార్, రాజు మహమ్మద్, పెద్ద బోయిన నారాయణ, చేరాలు, హైమద్ ఖాన్, ఐలయ్య బోగా సాంబశివరావు, చిప్ప నరసయ్య ఫిట్ కమిటీ, సేఫ్టీ కమిటీ, టెంపుల్ కమిటీ, మైన్స్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.